RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 47, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, గురువారం - 22 - మే - 2025 , వెల రూ.5/-

## ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్లాన్!

అమెరికా నిఘా వర్గాల తాజా నివేదికలో వెల్లడి

ఇజ్రాయెల్ తుది నిర్ణయంపై ఇంకా స్పష్టత కరవు




అమెరికా-ఇరాన్ అణు ఒప్పందం ఫెయిలైతే దాడుల ముప్పు అధికం

ఇరాన్‌తో చర్చలకు ట్రంప్ పెట్టిన 60 రోజుల గడువు పూర్తి

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు



అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా మిగతా.. 2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ పై ప్రధాని మోదీ ఏమన్నారంటే...!

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి




మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి

భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

# రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలి



- ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పం
- ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాం
- దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతా
- పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించింది

హైదరాబాద్: దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి కశ్మీర్ ఘటనల నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించామని చెప్పారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు ఆ మహనేత విగ్రహానికి ముఖ్యమంత్రి గారు పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ గారి



వర్ధంతి రోజున "ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మిగతా.. 2లో




### అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..

బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. "నక్సలిజం నిర్మూలనలో మిగతా.. 2లో




## కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు

ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ



కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మిగతా.. 2లో




కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

### ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు

ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం

కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్

## యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

# ఘనతే మోదీదే

- ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా
- ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం
- యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం
- యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు




అమరావతి: ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని మిగతా.. 2లో



### బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

- ★ టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్
- ★ మృతిచెందిన నేత బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- ★ ఉండవల్లి నివాసంలో బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ భేటీ
- ★ హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- ★ ఆర్థిక సాయంతో పాటు, ఇంటి తాకట్టు విడిపిస్తానని లోకేశ్ హామీ

అమరావతి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే కార్యకర్తల బాగోగులు చూడటం మిగతా.. 2లో

## కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

ఎన్ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ




రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చేసేలా ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్

త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

## అదే జరిగితే రష్యాపై ఆంక్షలు విధిస్తామంటూ అమెరికా వార్నింగ్




- రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలపై అమెరికా కీలక వ్యాఖ్యలు
- యుద్ధం ముగించకుంటే రష్యాపై అదనపు ఆంక్షలని యూఎస్ హెచ్చరిక
- సెనెట్‌లో మాట్లాడిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

## వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి

- మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముంది




- వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

మొదటి పేజీ తరువాయి

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

## ఎంటెక్ టు నక్సలిజం

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

## అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తుడు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారంలో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబాల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

మొదటి పేజీ తరువాయి

భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం




అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.

ఆరోగ్యమే మహాభాగ్యం

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు... అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా... ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం" అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. "రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు" అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

## కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు. దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలి

"ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పమని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకులపై కాల్పుల ఘటన, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. గతంలో యుద్ధం జరిగినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పారని, ఉగ్రవాదులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీ గారు మనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆ యుద్ధం సందర్భంగా ఆనాడు అమెరికా, లేదా ఇతర దేశాల మధ్యవర్తిత్వాన్ని ఇందిరా గాంధీ గారు అంగీకరించలేదని గుర్తుచేశారు. భారత దేశ భద్రతను కాపాడుకోవడంలో ఎవరి సూచనలు, మధ్యవర్తిత్వం అక్కరలేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. కశ్మీర్ ఘటనలపై పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు, మల్లిఖార్జున ఖర్గే గారితో పాటు అందరం కేంద్రానికి, పోరాటం చేస్తున్న వీర జవానులకు అండగా నిలబడ్డామని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో మహాత్మాగాంధీ గారు, ఇందిరా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు, పీవీ నరసింహారావు గారి విగ్రహాలతో ఈ ప్రాంతం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని, ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21 వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు. రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ మేయర్ పాల్గొన్నారు.

## బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి

కార్యకర్తల బాగోగులు చూడటం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన దివంగత టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసానికి పిలిపించి పరామర్శించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేశ్ ను కలిసిన వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, ఆయన సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాలకోటిరెడ్డి హత్య జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను వారు మంత్రికి వివరించారు. హత్య కేసులో నిందితులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు విచారణను వేగవంతం చేసి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు లోకేశ్ ను కోరారు. తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి హామీ, గృహ నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నివాసం ఉంటున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నారా లోకేశ్, వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదలకు కృషి చేయడంతో పాటు, పార్టీ తరపున ఇంటి తాకట్టును విడిపిస్తానని మాట ఇచ్చారు. హత్య కేసు నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య వంటివారే మనకు స్ఫూర్తి. మీ కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా నేను బాధ్యత తీసుకుంటాను" అని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి లోకేశ్ తమకు అండగా నిలవడం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి సుమారు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపినట్లు ఆరోపణలున్నాయి. ఈ హత్యకు ఆరు నెలల ముందు కూడా ఆయనపై కత్తులతో దాడికి విఫలయత్నం జరిగింది. తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు గతంలో తెలిపారు.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

మొదటి పేజీ తరువాయి

అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే "కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి" అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. "ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ పై ప్రధాని మోదీ ఏమన్నారంటే...!

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన పోస్టును ప్రధాని నరేంద్ర మోదీ రీపోస్ట్ చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్వపడుతున్నాను. మావోయిజం ముప్పును పూర్తిగా తొలగించి, ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని తన సందేశంలో తెలిపారు. మాఢ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ కూంబింగ్‌లో బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్ట పర్వత ప్రాంతాల్లో 24 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఆపరేషన్‌లో 16 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. తాజా ఘటనతో మావోయిస్టుల ఏరివేత చర్యలు మరింత ముమ్మరమయ్యాయని స్పష్టమవుతోంది.

## కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

తమిళనాడు: జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

## ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్లాన్!

అమెరికా-ఇరాన్: ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడులకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతోందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేస్తున్నట్లు సీఎన్ఎన్ వార్తా సంస్థ వెల్లడించింది. అమెరికా అధికారుల సమాచారం మేరకు ఈ కథనాన్ని ప్రచురించినట్లు తెలిపింది. అయితే, ఈ దాడుల విషయంలో ఇజ్రాయెల్ ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకున్నారా లేదా అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదని వెల్లడించింది. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసే అవకాశాలు ఇటీవల గణనీయంగా పెరిగినట్లు నిఘా వ్యవహారాలతో సంబంధమున్న ఒక అధికారి సీఎన్ఎన్‌కు చెప్పినట్లు సమాచారం. ఒకవేళ అమెరికా, ఇరాన్‌తో కుదుర్చుకునే అణు ఒప్పందం ద్వారా ఇరాన్‌లోని యురేనియం నిల్వలను పూర్తిగా నిర్మూలించలేకపోతే, దాడుల సంభావ్యత మరింత పెరుగుతుందని సదరు అధికారి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య మార్గాల్లో ఒప్పందం కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుతున్న ప్రస్తుత తరుణంలో ఈ నిఘా నివేదిక బయటకు రావడం గమనార్హం. ఇజ్రాయెల్ ఉన్నతాధికారుల ప్రకటనలు, రహస్యంగా సేకరించిన సంభాషణల రికార్డులు, సైనిక కదలికలను బట్టి ఇజ్రాయెల్ దాడులకు సిద్ధమవుతున్నట్లు అంచనా వేస్తున్నామని సీఎన్ఎన్ వివరించింది. మరోవైపు, యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మంగళవారం తీవ్రంగా తప్పుపట్టారు. కొత్త అణు ఒప్పందం కుదిరే అవకాశాలపై ఆయన అనుమానాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇరాన్‌తో అణు ఒప్పంద చర్చలు విఫలమైతే, సైనిక చర్యను కూడా పరిశీలిస్తామని అధ్యక్షుడు ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఈ చర్చల్లో పురోగతి సాధించేందుకు ఆయన విధించిన 60 రోజుల గడువు కూడా ఇప్పటికే ముగిసిపోయింది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం, వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం స్పందించలేదని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది.

## ప్రధానికి అండగా ఉండాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు

హైదరాబాద్: దాయాది దేశం పాకిస్థాన్‌కు తగిన రీతిలో గుణపాఠం చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, పాకిస్థాన్ విషయంలో కీలక అవకాశాలను కేంద్రం చేజార్చుకుందని ఆయన ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే తీరులో మోదీ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోయిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో అమెరికాతో సహా పలు ప్రపంచ దేశాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఎదురైనా, వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా యుద్ధాన్ని కొనసాగించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం విషయంలో తాము ఎలాంటి రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎంతో వన్నె తెచ్చారని, భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో గట్టిగా వ్యవహరించేందుకు వచ్చిన సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం దేశంలో తొలిసారిగా తామే తిరంగా ర్యాలీ నిర్వహించామని సీఎం గుర్తుచేశారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, ప్రధానమంత్రికి మద్దతుగా నిలవాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆనాడు దుప్పటి కప్పుకుని పడుకున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో పార్టీల ప్రమేయం లేకుండా, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన తెలిపారు. దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

## అదే జరిగితే రష్యాపై ఆంక్షలు విధిస్తామంటూ అమెరికా వార్నింగ్



రష్యా-ఉక్రెయిన్: రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు, శాంతి చర్చల నేపథ్యంలో అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సుముఖత చూపకపోతే, ఆ దేశంపై మరిన్ని కఠినమైన ఆంక్షలు విధించాల్సి వస్తుందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. సెనెట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ మేరకు రష్యాను హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో రష్యా కొన్ని నిర్దిష్ట నిబంధనలను ప్రతిపాదిస్తోందని, ఆ నిబంధనలు ఏమిటో స్పష్టత వచ్చిన తర్వాతే యుద్ధం ముగింపుపై రష్యా వైఖరి పూర్తిగా అర్థమవుతుందని రూబియో పేర్కొన్నారు. ప్రస్తుత శాంతి చర్చలు ఫలవంతమవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అయితే, చర్చలు జరుగుతున్న సమయంలో ఆంక్షల ప్రస్తావన తీసుకురావడం దౌత్యపరమైన ప్రక్రియకు ఆటంకం కలిగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ శాంతి స్థాపనకు రష్యా ఇష్టపడకపోయినా, యుద్ధాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నా కఠిన చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నారని రూబియో తెలిపారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిపిన ఫోన్ సంభాషణ అనంతరం, ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే కొన్ని షరతులు వర్తిస్తాయని వెల్లడించినట్లు సమాచారం. ఈ సంభాషణ తర్వాత ట్రంప్ మాట్లాడుతూ, ఇరు దేశాలు తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు ప్రారంభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాత్రం, యుద్ధాన్ని ముగించే ఉద్దేశం రష్యాకు ఉన్నట్లు తనకు తోచడం లేదని వ్యాఖ్యానించారు. కాగా, ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడుతున్న రష్యాపై ఐరోపా సమాఖ్య (ఈయూ), బ్రిటన్ ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి ...

### ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం..

### సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్




రాథోడ్..... **(నేటి శుభోదయ):** కొణిజర్ల, మే 21 :- గత ఆరు వారాల నుంచి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా



వీరభద్రం డిమాండ్ చేశారు. మండల పరిధిలో బోడియ తండా ఉపాధి పనులు చేస్తున్న పని ప్రదేశంలో సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఆరువారాల నుంచి పనిచేస్తూన్న బిల్లులు సకాలంలో అందటం లేదని, గుట్టల పక్కన వర్షపు నీరు వెళ్ళటానికి కాలువల పని కష్టంగా ఉందని కూలీలు తమ గోడును తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఉద్దేశించి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ సర్కార్ లో తీసుకురావడం జరిగిందని, నేడు కేంద్ర బిజెపి



ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ బడ్జెట్లో నిధులు సక్రమంగా కేటాయించకుండా కోతలు విధించిందని విమర్శించారు, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు, పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు సకాలంలో చెల్లించడం కోసం సిపిఎం ప్రజాసంఘాలు పోరాడుతుందని గుర్తు చేశారు, ఈనెల 30న ఉపాధి కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను ఉపాధి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలందరికీ అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరాడుతుందని సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఉద్యమాలలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు, అనంతరం ఉపాధి హామీ టెక్నికల్ ఆఫీసర్ కు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి, వేతనాలు తగిన స్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు, కార్యక్రమంలో సిపిఎం తనికెళ్ల గ్రామ నాయకులు యాస వెంకటేశ్వర్లు ఉపాధి కూలీలు ధరావత్ శ్రీను, ధరావత్ సక్క, అజ్మీర రాముడు, ధరావత్ రాం లాల్, వాంకుడోత్ సుభాని, ధరావత్ సరోజ, భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం,**(నేటి శుభోదయ):** మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

### జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ



మెదక్ జిల్లా: మే21,(నేటి శుభోదయ ప్రతినిధి): శ్రీనాథ్ చారి.. రేగోడ్ మండల కేంద్రమైన విద్య కార్యాలయంలో బుధవారం నాడు ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృత్యాంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, మౌలిక వసతులలో ఏ విధమైన అంతరాలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేస్తే సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేయటానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయ సర్వశక్తిమంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేగోడ్ మండల విద్యాధికారి గురునాథ్ ఎంఆర్ సి .సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా జరిగిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు -( చేరాలరవీందర్, మంథని)




మంథని /పెద్దపల్లి, మే-21, **(నేటి శుభోదయ):** బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక చి.ల.సౌ. యన్. మానస, రేణుక యాకయ్య గార్ల ఏకైక పుత్రుడు యమ్. రాజేష్ కళ్యాణం బుధవారం రోజున ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణు,టి ఎన్ జి ఓ అధ్యక్షులు బొంకురి శంకర్,జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేడు పెళ్లి చేసుకున్నా నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

## సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్

### ఖమ్మం లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ఖమ్మం ,**(నేటి శుభోదయ):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల



దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పార్టీ శ్రేణులతో కలిసి భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు



అర్పించారు. అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి, కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని, ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు. మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి



ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మదూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాలనరేష్,కామా అశోక్,కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బంది నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ , తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్న, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ,హనుమాన్ జయంతి వేడుకలను సోదర భావంతో జరుపుకోవాలి

### - టౌన్ ఏసిపి రమణమూర్తి

ఖమ్మం,**(నేటి శుభోదయ):** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలను అనుసరించి బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ



పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను



గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం



పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

## గుడివాడలో ఎనిమిది రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.400కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం.

### గుడివాడ అభివృద్ధికి మెగా ప్రాజెక్ట్ అందించిన ఎంపీ బాలసౌరీకి ధన్యవాదాలు

గుడివాడ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): గుడివాడలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి 400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి మరియు ఆర్.యు.బిల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైల్వే గతి శక్తి పథకంలో భాగంగా మంజూరైన 400 కోట్ల నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై రైల్వే, నేషనల్ హైవే, రెవెన్యూ, మోర్తు శాఖల అధికారులతో గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్డీవో బాలసుబ్రమణ్యం బుధవారం సమావేశం అయ్యారు. సమావేశంలో రైల్వే గేట్ల వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, తదితర ఇబ్బందులను రెవెన్యూ మరియు ఎన్.హెచ్.ఐ అధికారులు గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. గేట్ల వద్ద ఆర్ఓబి మరియు అండర్ బిడ్జిల నిర్మాణాలకు ఉన్న అనుకూలతలు తెలిపిన రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు....ప్రాజెక్టుల నిర్మాణానికి డీపీఆర్ ల సిద్ధం.... రైల్వేలోని వివిధ శాఖల అధికారుల ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలను ఎమ్మెల్యే రాము మరియు అధికారులకు వివరించారు. ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలని, నిర్మాణాల అనంతరం



ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విలేకరులతో మాట్లాడుతూ గుడివాడ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి కృషి చేస్తున్నానన్నారు. తాము చేసిన కృషి ఫలించిందని నియోజకవర్గంలో ఎనిమిది రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి రైల్వే బోర్డు 400 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై సమావేశంలో చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామన్నారు.

### ఎనిమిది చోట్ల నిర్మాణాలకు నిర్ణయం

గుడివాడ పట్టణంలోని బేతవోలు - ధనియాల పేట గేట్లను కలుపుతూ వై జంక్షన్ బ్రిడ్జి మందపాడు రైల్వే గేటు వద్ద ఐ ఆకారంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించామన్నారు. అదేవిధంగా కేసీఆర్ కళాశాల రోడ్డులో గల గేటు పై ఆర్ఓబి నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన. స్థానిక పరిసరాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికే మొగ్గు చూపమన్నారు.రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో గల గేటు వద్ద రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొలాలకు రోడ్డు, మోటూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్ఓబి మరియు అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.ఇవే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ఈ ప్రాజెక్టులు మంజూరు కావడం శు భదినమని గుడివాడ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా ప్రాజెక్ట్ రావడంలో కృషిచేసిన ఎంపీ బాలసౌరీకు గుడివాడ ప్రజల తరఫున ఎమ్మెల్యే రాము హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టులు త్వరగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్.హెచ్.ఎ. డి ఈ సత్యనారాయణ, ఏ.ఈ శరత్ చంద్ర,కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు నిరంజనరావు,ఆర్.అండ్.బి డిఈ కామేశ్వర రావు,మోర్తు శాఖ అధికారి వెంకట్, టూ టౌన్, రూరల్ సీఐలు నాగ దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి, సర్వే, మోర్తు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. మహిళాడుదేపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నడ్డి ధనంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి దానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్కిల్ పరిధిలోని డివిజన్ల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ



కొనియాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మొహమ్మద్ కాలేదు, డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పలుగు చెరువు మహేష్, రగడపల్లి శ్రవణ్, అనుముల జాన్ పాల్, లక్ష్మారెడ్డి, షేక్ ఫైన్, జాంగిర్ ఖాన్, ప్రశాంత్, భరత్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలతో పవన్కళ్యాణ్ ముఖాముఖి



విజయవాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రజా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'మన ఊరు-మాటా మంతి' అనే స్క్రీన్ గ్రీవెన్స్కు ఈనెల 22వ తేది గురువారం ప్రారంభించనున్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని భవానీ థియేటర్ వేదిక కానుంది. ఇక్కడికి వచ్చే ప్రజలతో పవన్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాట్లాడతారు. వారి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలివ్వనున్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి...

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.

## ఫిజియో థెరియాపి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.



చేవెళ్ల నియోజకవర్గం మే.21**(నేటి శుభోదయ):** యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ వికాస్ పేరుతో రుణాలు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నారని స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల అజిత్ నగర్ వెళ్లే దారిలో నూతనంగా డాక్టర్ అశ్విజ హరిబాబు హిల్స్ హెల్ప్ పిజియోథెరపీ ఆస్పత్రిని ఆమె ఏర్పాటు చేశారు ఆసుపత్రిని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రారంభించారు ఫిజియోథెరపీలో నూతనంగా ఏర్పాటు చేసిన వివిధ యంత్రాలు పరికరాలను పరిశీలించి డాక్టర్ తో తెలుసుకున్నారు ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ వికాసం పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు త్వరలో ఈ పథకం అర్హులైన వారందరికీ ఇచ్చేందుకు అమలు చేస్తారని తెలిపారు నిరుద్యోగ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఆలోచనలతో స్వయం ఉపాధిని ఎంచుకొని కుటుంబ పోషణతో ఆర్థికంగా



అభివృద్ధి చెందాలని తెలిపారు డాక్టర్ అశ్విజ ఏర్పాటు చేసుకున్న హిల్స్ వెల్ ఫిజియోథెరపీ ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు ఇలాంటి ఫిజియోథెరపీ చేసినవారికి ఆరోగ్యపరంగా బాగుంటుందన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలలో అనేక ఆరోగ్య సమస్యలు మొదలవుతున్నాయని తెలిపారు సమస్యలను సజావుగా పరిష్కరించుకునేందుకు ఇలాంటి ఫిజియోథెరపీ లాంటివి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ పిఎసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్ చేవెళ్ల యూత్ బ్లాక్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,అజిత్ నగర్ మాజీ సర్పంచ్ బండ్లగూడ సంధ్య శ్రీశైలం, మత్స్యకారుల రాష్ట్ర నాయకులు వద్దే సత్తయ్య, మాజీ ఎంపీటీసీ పట్నం రామ్ రెడ్డి,రామకృష్ణ గౌడ్,పల్లగొల్ల అశోక్ యాదవ్, షాబాద్ టిల్లు, మిట్టు, యాదగిరి చారి, ఆయా గ్రామాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాటపై నారా లోకేష్ సమీక్ష



విజయవాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విశాఖపట్నంలో వచ్చే నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ అధికారులతో మంత్రుల బృందం మంగళవారం సమీక్ష నిర్వహించింది. ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతుండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. యోగా ప్రధాని నరేంద్ర మోడీ గారి మనసుకు దగ్గరైన కార్యక్రమం. రాష్ట్రాభివృద్ధికి మోడీ గారు ఎంతగానో అండగా నిలుస్తున్నారు. విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం రాష్ట్రానికి దక్కింది. అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలి. 26 జిల్లాల్లో 26 రోజుల పాటు వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది.

# అందరికీ అందుబాటులో ఉంటాం



వైరా, **(నేటి శుభోదయ):** వైరా పరిధిలో గల నాయి బ్రహ్మణులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తాం అని సంఘం నేతలు పేర్కొన్నారు. బుధవారం వైరా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు ఆధ్వర్యంలో వైరా మున్సిపల్ పరిధి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాసరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుదురుపాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నుకొని కమిటీ వేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి వైరా పట్టణ మండల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ

అధ్యక్షులుగా కుదురుపాక వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులుగా గజ్జల రామకృష్ణ ,కార్యదర్శిగా ఉబ్బనపల్లి నాగరాజు ,కోశాధికారిగా గజ్జల నరసింహారావు ,జాయింట్ సెక్రెటరీ గా రాచమల్ల శ్రీనివాసరావు,ప్రచార కార్యదర్శిగా కుదురుపాక వెంకన్న, రాచమల్ల వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులుగా దేవరకొండ కృష్ణ ,గౌరవ అధ్యక్షులుగా కుదురుపాక కోటయ్య,వర్కింగ్ ప్రెసిడెంటు గా కుదురుపాక నాగరాజు(కరెంటు), మంచికంటి వెంకటేశ్వర్లు ,కార్యవర్గ సభ్యులుగా నంద్యాల వెంకటనారాయణ,గజ్జల గోపాలకృష్ణ ,చిన్న ముత్తేవి ప్రసాదు ,దారా అర్లప్ప లను ఎన్నుకున్నారు.

# బత్తుల వీరయ్య సతీమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం,**(నేటి శుభోదయ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి త్రివేణి మృతి పట్ల బిఆర్ ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు . ఈ విషాద సమయంలో బత్తుల వీరయ్య కుటుంబానికి ధైర్యాన్ని, మనోబలాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బత్తుల వీరయ్య కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రాజమహేంద్రవరం లోని గౌతమీ ఘాట్ లో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర ప్రదేశ్ కర్టెన్ రైజర్ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రాఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విశాఖపట్టణంలో జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు



నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగ సాధన పై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖామాత్యులు నారాలోకేష్ ల ఆధ్వర్యంలో



యోగాకు సంబంధించి వివిధ కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నామన్నారు. జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారని పేర్కొన్నారు. విశాఖలో జరిగే సభలో 5 లక్షల మంది పాల్గొని యోగా అభ్యసిస్తారని అంచనా, ఇప్పటికే రాష్ట్రంలో యోగాభ్యాసానికి నాంది పలకాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 5 కోట్ల మంది యోగా అభ్యసించే విధంగా కార్యక్రమాల నిర్వహణ చేపట్టామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లకు ఐదుగురు మంత్రులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలో తాను ఒక సభ్యుడినన్నారు. కమిటీ ద్వారా రాబోయే రోజుల్లో అద్భుత కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కల్పిస్తునామన్నారు. సినీ రంగ ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కూచిపూడి కళా నృత్య కార్యక్రమం ఏర్పాటుచేశామని, యోగా సాధన ఒక వ్యాపకంగా మారేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక పరమైన అంశాల్లో భారతదేశం ప్రపంచంలో ముందంజ వేసినట్లుగా యోగా విషయంలో సైతం ప్రపంచానికి ఆరోగ్యాన్ని అందిస్తున్న దేశంగా భారత్ ను నిలబెట్టాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనకు అనుగుణంగా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న యోగా డే కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కార్యక్రమాలు చేపట్టమని, యోగా దినోత్సవంలో



ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జేసి చిన్న రాముడు, కమిషనర్ కేతన గార్గ్, అదనపు ఎస్పీ మురళీకృష్ణ, ఆర్డీవో కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిషోర్ ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5 నుంచి మసుల ఫెస్టివల్ లో క్రీడలను సమర్థవంతంగా నిర్వహిస్తాం

## రాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ (శాప్) చైర్మన్ రవినాయుడు

మచిలీపట్నం మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : వచ్చే జూన్ నెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మసుల ఫెస్ట్ లో భాగంగా జల క్రీడలను, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలను అధికారులతో సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. బుధవారం మచిలీపట్నం మంగినపూడి బీచ్ ను శాప్ చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వాగత తోరణం ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా ఏ ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్నారు తదితర వివరాలను శాప్ చైర్మన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సముద్రతీరం వెంబడి పర్యటించి జల క్రీడలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి, క్రీడలు జరిగే సమయంలో దాదాపు 8,000 మంది దాకా ప్రజలు వీక్షించేందుకు వీలుగా తగిన గ్యాలరీలు, విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ వలయాలు మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని చైర్మన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉంటూ దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. దురదృష్టవశాత్తు వెనుకబడుతూ వచ్చిందన్నారు. 2014-19 లో పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి అప్పటి రాష్ట్ర క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరలా నేడు మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టాక



పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను జూన్ నెల 5 వ తేదీన పెద్ద ఎత్తున ప్రారంభించేందుకు మంత్రివర్యులు సన్నాహాలు చేస్తున్నారన్నారు. తద్వారా మచిలీపట్నంను మంచి పర్యాటక సాంస్కృతిక ఆధ్యాత్మిక క్రీడా పరంగా అన్ని విధాల అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కెనోయింగ్, కయా కింగ్ వంటి జల క్రీడలు, బీచ్ కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించాలని మంత్రివర్యులు సూచించారన్నారు. వారి సూచన మేరకు బీచ్ ను సందర్శించామని, ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించామని దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలుగా నిర్వహించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తు న్నామన్నారు. ఈ ఉత్సవాలకు మసుల ఫెస్ట్25 నామకరణం చేశారని త్వరలో డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మత్స్య కారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచారన్నారు. అంతేకాకుండా అమరావతికి ముఖద్వారంగా నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి చాలా బాగుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా చారిత్రాత్మక తోరణం రూపుదిద్దుకోవడం సంతోషదాయకమన్నారు రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాలలో ఉన్న ప్రముఖులను ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. తద్వారా మచిలీపట్నం ప్రాముఖ్యత దేశవ్యాప్తంగా విస్తరించే పరిస్థితి ఉందన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరమని ఈ తీర ప్రాంతాన్ని ఎలా ఉపయోగించుకోవాలని, ఎలా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, పర్యాటక రంగాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆలోచిస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఉత్తమ క్రీడలు ముఖ్యంగా బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కెనోయింగ్, కయాకింగ్ జల క్రీడలు పెడల్ బోట్, డ్రాగన్ బోట్ వంటి నీటి పోటీలు నిర్వహిస్తామన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో శాప్ చైర్మన్ వెంట మెప్మా పీడీ సాయిబాబు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దారు హరినాథ్, జల క్రీడల జిల్లా అధ్యక్షులు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి

## ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం దళితుల పైన దాడులు ఆపాలి లేదంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తాం అలిండియా అంబేద్కర్ యువజన సంఘము తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి అప్పల రాజు డిమాండ్

చేవెళ్ల నియోజకవర్గం మే 21 **(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం లో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దళిత సమాజానికి చెందిన జేమ్స్ పై జరిగిన అమానవీయ దాడి రాజ్యాంగాన్ని సవాల్ చేయడమే కాకుండా మన సమాజంలో లోతుగా పాతుకపోయిన కులతత్వ ఉగ్రవాద మనస్తత్వాన్ని కూడా బహిర్గతం చేస్తుంది. చంద్రగిరి సమీపంలోని ఒక కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యార్థి పై అదే కళాశాలలో తన జూనియర్ అయిన ఒక కుల ఉన్మాది యశ్వంత్ నాయుడు జేమ్స్ ను తరచు కులం పేరుతో వేధిస్తూ తనలోని కుల ఉన్మాదాన్ని బయటపెడుతున్నాడు ఈ క్రమంలో అలా హింసించడం తగదని బదులిచ్చిన జేమ్స్ పై కక్ష పెంచుకున్న ఆ కుల ఉన్మాది యశ్వంత్ నాయుడు రౌడీ షీటర్ రూపేష్ మరో రౌడీషీటర్ చోటా బ్లేడ్ కిరణ్, జగ్గ, మరియు నానీలతో కలిసి జేమ్స్ అనే దళిత విద్యార్థిని కారులో కిడ్నాప్ చేసి కులం పేరుతో దూషిస్తూ హాకీస్టిక్స్





మరియు ఇనుప రాడ్లతో దళిత విద్యార్థి జేమ్స్ పై విచక్షణ రహితంగా దాడి చేయడమే కాక కత్తులతో తలపై కోశారు. ఆ దళిత విద్యార్థి జేమ్స్ ఆ దెబ్బలు తాళలేక అరుస్తూ ఉండడంతో అతని నోట్లో అండర్వేర్ కుక్కి అతనికి మూత్రం తాగించారు. ఆపై తెరచానూరు సమీపంలోని ఓ లాడ్జిలో అతనిని కాళ్లు చేతులు కట్టేసి హోటల్ యజమానితో కలిసి 36 గంటల పాటు పదేపదే అతనిపై దాడి చేస్తూ మూత్రం తాగించారు. అతను అపస్మారక స్థితిలోకి వెళ్ళగానే అతనిని కత్తెలతో పొడిచి హత్య చేయడానికి ప్రయత్నిస్తుండగా అంతలోనే అక్కడికి కొందరు వ్యక్తుల రాకను గమనించిన కుల ఉగ్రవాదులు దళిత విద్యార్థి జేమ్స్ అక్కడే వదిలేసి పారిపోయారు. అది గమనించిన కొందరు వ్యక్తులు అతనిని ఆసుపత్రికి తరలించి వైద్యం ఇది మానవాళికి సిగ్గుచేటు ఇది కేవలం జేమ్స్ పైన దాడి కాదు మొత్తం దళిత సమాజం యొక్క ఆత్మగౌరవం పై దాడి మరియు శాంతి భద్రతల వైఫల్యానికి సజీవ సాక్ష్యం. తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే అక్కడ కూడా దళితుల గోడు వినడానికి పోలీసులు కూడా సిద్ధంగా లేరు.అన్నారు ఈ కుల ఉగ్రవాదులపై కేసు కట్టేంత ధైర్యం తమకు లేదని నిస్సిగ్గుగా పోలీసులు స్పష్టం చేశారు ఫిర్యాదులోంచి కొంతమంది పేర్లను తొలగించి ఫిర్యాదు చేస్తే తాము తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేస్తుండడం బట్టి చూస్తే నిందితులకు ప్రభుత్వం పరోక్ష మద్దతు లభిస్తుందని స్పష్టంగా అర్థమవుతుంది. మేము కూటమి ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాము ఇదేనా ప్రజాస్వామ్యం? దళితులు సురక్షితంగా లేని ఆంధ్రప్రదేశ్ లో చట్టబద్ధమైన పాలన ఇదేనా ఇదే పరిస్థితి కొనసాగితే ఆంధ్రప్రదేశ్ లో దళితులు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే హక్కును కూడా కోల్పోతారు. ఇది రాజ్యాంగంపై బాబాసాహెబ్ ఆలోచనలపై ప్రత్యక్ష దాడి. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేశారు నిందితులను వెంటనే అరెస్టు చేసి ఎన్ఎస్ఏ వారిపై విధించాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలోని కఠినమైన సెక్షన్లు మరియు బిఎన్ఎస్ లోని కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. ఈ కేసు ఫాస్ట్ ట్రాక్కోర్టులో విచారించాలి. నేషనల్ ఎస్సీ కమిషన్ వాళ్ళ ఈ యొక్క ఘటనపై వెంటనే స్పందించి వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి ప్రభుత్వం రక్షణ ఆర్థిక సాయం అందించాలి. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం కులహించకు వ్యతిరేకంగా బలమైన చట్టాలను రూపొందించాలి మరియు ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. కడారం వినయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.-ఎస్పీ రోహిత్ రాజు



## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, మే 21, (నేటి శుభోదయ ): జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సై ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్న ఒక్కగాను ఒక్కకుమారుడు ఉరివేసుకొని హత్మహత్య చేసుకున్నాడు

“తండ్రి పిర్యాదుతో వెలుగుచుసిన వైనం.



శంషాబాద్ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): ఇన్స్పెక్టర్ ఎన్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి.పాలమూరి బాలరాజ్ గౌడ్ ఇచ్చిన పిర్యాదుమేరకు సీఐ తెలిపిన వివరాల ప్రకారం..పాలమూరి బాలరాజ్ గౌడ్ కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు సంతానం , తన ఇద్దరు కుమార్తెల వివాహాలు ఇప్పటికే చేశానని మరియు ఫిర్యాదుదారుడి కుమారుడు ఆగు పాలమూరు ప్రవీణ్ గౌడ్ వయసు: 33 సంవత్సరాలు, షాద్‌నగర్ లోని బజాజ్ ఫైనాన్స్ లో మేనేజర్‌గా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ఫిర్యాదుదారుడు తన గ్రామంలోని బత్తుల శ్రీధర్ గౌడ్ ఇంట్లో అద్దెకు నివసిస్తున్నారాని మరియు 15 రోజుల క్రితం ఫిర్యాదుదారుడు అల్వాల్‌లోని బాలాజీ నగర్‌లో వున్న తన పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లాడు, అప్పటి నుండి, అతని కుమారుడు ప్రవీణ్ గౌడ్ అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడని తెలిపారు . 20.05.2025 నాడు దాదాపు రాత్రి 10:30 గంటలకు ఫిర్యాదుదారుడు తన కుమారుడిని ఫోన్‌లో చాలాసార్లు సంప్రదించడానికి ప్రయత్నడు, కానీ అతని కుమారుడు ప్రవీణ్ గౌడ్ ఫోన్ కాల్‌కు సమాధానం ఇవ్వలేదు, తరువాత అనుమానంతో తేదీ 21.05.2025న రాత్రి 01:00 గంటలకు ఫిర్యాదుదారుడు తన కూతురు ఇంటి నుండి పెద్ద తూప్రా గ్రామం లోని కుమారుడు ఉంటున్న తన అద్దె ఇంటికి వచ్చి చూసేసరికి తన కుమారుడు ప్రవీణ్ గౌడ్ బెడ్ షీట్ సహాయంతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించాడు. ఫిర్యాదుదారుడు తన కొడుకు వివాహం కోసం అనేక సంబందాలు చూశాడని, కానీ ఏ సంబందం కుదరకపోవడం తో ఫిర్యాదుదారుడి కుమారుడు ప్రవీణ్ గౌడ్ తన ప్రాణాలపై విరక్తి చెంది మనస్తాపం తో బెడ్ షీట్ సహాయంతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తన కుమారుడు ఆగు ప్రవీణ్ గౌడ్ మరణం వెనకాల ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలుపుతూ పిర్యాదుదారుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు తిరస్మరణీయం.....

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవేళ్ల నియోజకవర్గం మే 21(**నేటి శుభోదయ):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ చౌరస్తా లో బుధవారం నాడు దివంగత నేత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి ముందుగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య,రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వార్త మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలు ఈ దేశానికి మర్చిపోయామని అలాంటి వ్యక్తులు నోటుకు కోటికొకరు పుడతారని వారి త్యాగాలను నేటి సమాజం మర్చిపోకూడదని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్,గడ్డం వెంకట్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య,మాజీ ఎంపీటీసీ రాం రెడ్డి, రేణుట్ల రాజు గౌడ్, నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మందాడి రాఘవరెడ్డి, కొత్తపల్లి విక్రం రెడ్డి మోత్కుపల్లి భాస్కర్, ప్రవీణ్, తలారి నరేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్ శరత్ చంద్ర




బండ్లగూడ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 5వ డివిజన్ లోని కపిల నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లినింగ్ ప్రక్రియను పరిశీలించారు కమిషనర్ బి, శరత్ చంద్ర. సిన్సిటీ ప్రధాన రహదారిపై స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించారు.రానున్నది వర్షాకాలం కాబట్టి వరదనీరు నిల్వలపైన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాడ్, వంటి ప్రమాదకరమైన రోగాలు ప్రభాలే ప్రమాదం ఉందని ఈనేపథ్యంలో శానిటేషన్ విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు కృష్ణ, రాము, సిబ్బంది పాల్గొన్నారు.




## సింగల్ విండో సొసైటీల దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగించుకోవాలి

### డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



ఆమనగల్లు(నేటి శుభోదయ): సన్న,చిన్నకార రైతులకు ఆమనగల్లు సింగల్ విండో సొసైటీల ద్వారా ఇచ్చే దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోపరుచుకోవాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కోరారు.బుధవారం ఆమనగల్లు సొసైటీల ద్వారా లోడిగ లక్ష్మయ్యకు ట్రాక్టర్,డైరీలకు కలిపి రూ,10 లక్షలు అదేవిధంగా డైరీ ఏర్పాటుకు గానూ బాలగోని కృష్ణయ్యకు రూ,8 లక్షలను డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,డిసిసిబి బ్యాంకు మేనేజర్ అరుణ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఎకరాకు 4 లక్షల చొప్పున దీర్ఘకాలిక రుణాలు అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోపరుచుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ అరుణ,కిసాన్ మిత్ర డైరెక్టర్ రమేష్,సింగల్ విండో సీఈవో దేవేందర్,మహేష్,రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

### అలిండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు



చేవెళ్ల నియోజకవర్గం మే 21 (**నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ వివాహ కార్యక్రమం నల్గొండ జిల్లాలో యం ఎన్ ఆర్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన అలిండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, రాష్ట్ర కోశాధికారి ప్రమోద్ కుమార్,కార్యదర్శి అప్పల రాజు,ప్రభు తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం

### బిజెపి శ్రేణులకు పొంగులేటి సూచన
### జాతీయవాదులపై దాడి బాధాకరం
### నిందులపై తగు చర్యలు తీసుకోవాలి
### పోలీసు శాఖకు సుధాకర్‌రెడ్డి విన్నపం
### తిరంగ్ యాత్ర విజయవంతం పట్ల హర్షం
### జిల్లా ప్రజలకు అభినందనలు, ధన్యవాదాలు





ఖమ్మం,(**నేటి శుభోదయ):** ఆపరేషన్ సిందూర్ విజయవంత మైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా సంబురాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకుల్కెనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధుకర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

### తల్లి లాంటి ఐఏఎస్ శైలజ రామయ్యర్ పై తప్పుడు కూతలు కూస్తే ఖబర్దార్
### వంశీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించింది దుద్దిల్ల కుటుంబం
### వంశీ పెద్దనాన్న నియోజకవర్గంలో 21వేల మెజార్టీ
### వంశీ నాన్న చెన్నూరులో 24 వేల మెజార్టీ
### మంథనిలో మాత్రం 53 వేల మెజార్టీ




మంథని, మే -21,(**నేటి శుభోదయ):** కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో అయిలి ప్రసాద్, వోడ్నాల శ్రీనివాస్,కొత్త శ్రీనివాస్,కొండ శంకర్,ఆకుల కిరణ్ మాట్లాడుతూ.... పుట్ట మధూకర్ నోరు అదుపులో పెట్టుకోవాలని మండల అధ్యక్షుడు




అయిలి ప్రసాద్ అన్నారు.తల్లి లాంటి ఐఏఎస్ శైలజ రామయ్యర్ పై తప్పుడు కూతలు కూస్తే ఖబర్దార్ అని వోడ్నాల శ్రీనివాస్ హెచ్చరించారు.రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని కొత్త శ్రీనివాస్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి మీకు మధ్య ఉన్న సంబంధం ఏంటి అని నాయకులు ప్రశ్నించారు.మీ వాలకం చూస్తుంటే 2023 ఎమ్మెల్యే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఖభాలీలను,కట్టప్పలను తయారు చేసింది మీరేనా..? పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ సహాయ సహకారాలు తీసుకున్నారా అని అన్నారు. 2014 లో తమరు ఎమ్మెల్యే కాగానే మంథని నియోజకవర్గంలో జరిగిన నాలుగు దళిత హత్యలల్లో ఆరోపణలు ఎదుర్కొన్నది మీరు కాదా..?ఇప్పటికే ఎస్ సి,ఎస్ టి,బిసి,మైనారిటీ వర్గాలు రాజ్యాంగం లోని హక్కులను విధులను పొందుతూ రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారు,ఒక వేళ ఎవరికి అయిన ఇబ్బందులు కలిగితే,మీ దొరల ప్రభుత్వ హయాంలో జరిగినట్లు కాకుండా ప్రజలు స్వేచ్ఛగా చట్టాన్ని ఆశ్రయించి పోలీస్ స్టేషన్ల ద్వారా కోర్టుల ద్వారా న్యాయాన్ని పొందుతూ సమాజంలో గౌరవంగా ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తున్నారు.మంథని నియోజకవర్గ ప్రాంతంలో ఇలాంటి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించి ఎస్ సి, ఎస్టీ,బీసీ,మైనారిటీలు సమాజంలో ఆత్మగౌరవం తో దర్యంగా బ్రతుకుతున్నారంటే దానికి కారణం దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ఈప్రాంతంలో ఇప్పటికి మీ ప్రభుత్వం నియమించిన కొందరు పోలీస్ అధికారులు విధులు నిర్వర్తిస్తూ రాజ్యాంగాన్ని రక్షిస్తున్నారు. మీరు నియమించిన చట్ట పరిరక్షణ అధికారులపైన మీకు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఇప్పుడు రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న పుట్టా మధు మీ హయాంలో ఈ అధికారుల చేత ఎన్ని రాజ్యాంగ ఉల్లంఘనలు చేపించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రోటో కాల్ లో నిజంగా అవమానం జరిగితే పార్లమెంటు ప్రివిలేజీ ఎథిక్స్ కమిటీకి లేదా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలి.ఇక్కడ పుట్ట మదుకు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వంశీ పిర్యాదు చేసినట్టు బట్టలు చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించింది దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీను బాబు ల ఆదేశాలతో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు. వంశీ కృష్ణ వాళ్ళ పెద్దనాన్న నియోజకవర్గం బెల్లంపల్లి లో 21000 వేల మెజారిటీ, వాళ్ళ నాన్న నియోజకవర్గం చెన్నూరులో 24000 మెజారిటీ మాత్రమే వస్తే ఒక మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబు ,శ్రీను బాబు భరోసాతో 53000 వేల అత్యధిక మెజారిటీ ఇచ్చి వంశీ విజయంలో ప్రధాన భూమిక పోషించిన ఘనత శ్రీధర్ బాబు,శ్రీను బాబు ది కాదా అని ప్రశ్నించారు. బహుజనవాదం,ప్రజాస్వామ్యం,రాజ్యాంగం అని పెద్దపెద్ద పదాలు పలికే మీరు మీకు రాజ్యాంగం మీద నిజంగా గౌరవమే ఉంటే మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వామన్ రావు,నాగమణి అడ్వకేట్స్ దంపతుల హత్యల కేసులో ఎందుకు పారిపోయారు ఎందుకు అని ప్రశ్నించారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఫ్రొటోకాల్ వివాదం యాడ్ ఏజెన్సీ పొరపాటు వల్ల జరిగిందని దాన్ని సరి చేసి వివాదం సద్దుమనిగిన విషయం మర్చిపోయారా అని అన్నారు.మంథని నియోజకవర్గంలో దళితులు,గిరిజనులు, బిసిలు,మైనారిటీల పట్ల మీ లాగా కపట ప్రేమ కాకుండా బహుజనులంటే దుద్దిళ్ల కుటుంబానికి మొదటి నుండి ఎనలేని గౌరవ మర్యాదలు ఉన్నాయి,అందుకే దుద్దిళ్ల హయాంలో మంథని నియోజకవర్గంలో బహుజనులు ఆత్మగౌరవంతో దర్యంగా భద్రతతో ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు కారణం దుద్దిళ్ల కుటుంభం.మీ డూప్ బహుజనవాదం, పసలేని ఆరోపనలు అన్నీ మీ వ్యక్తిగతం, మీ స్వార్ధపూరిత రాజకీయ లబ్దికోసం మాత్రమేనని మీ మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇకనైనా మా పార్టీ అంతర్గత విషయాలపై మీరు మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అరిసి పెడబొబ్బలు పెట్టి బట్టలు చింపుకొని మా కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళితుల మధ్య తగాదాలు పెట్టించవద్దని హితవు పలుకుతూ.. మీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మంథని మాజీ సర్పంచ్ వోడ్ల శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, పూదరి శంకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేరవేన లింగయ్య,రామ్ రాజశేఖర్,ఆకుల కిరణ్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంతిని సత్యం,బిసి సెల్ అధ్యక్షులు అయిలి శ్రీనివాస్,బిసి సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గొట్కరీ కిషన్, మాజీ సర్పంచులు భీముని స్వామి,కర్ణ కృష్ణ, అయిలి శ్రీనివాస్,భీముని వెంకటస్వామి,మైదిపల్లి మాజీ సర్పంచ్ వెట్లూరి రామస్వామి,మల్లేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల మధు, కాంగ్రెస్ నాయకులు అక్కపాక సది గొల్లపల్లి శ్రీనివాస్,ఉప్పట్ల బాపు,నాగులరాజయ్యమంథనిశ్రీనివాస్,కౌన్సిలర్ లు శ్రీపతి బానయ్య, వికె.రవి,కుర్రలింగన్న,బండారిప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### మంథని కాంగ్రెస్ నాయకులు
### ( చేరాల రవీందర్ మంథని ఆర్సి ఇంచార్జ్ )



మంథని, మే -21, (**నేటి శుభోదయ):** మాజి ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఐటీ పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆధునిక భారతదేశ నిర్మాత, దార్శనిక నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన రాజీవ్ గాంధీ జీవితం. రాజకీయ ప్రస్థానం, పరిపాలన, దుర్ఘటనలో వారి మరణం ఒక విషాదం.ఈ వ్యాసం వారి అభిమానులకు, ఆదర్శవాదులకు, మరియు భారతదేశ భవిష్యత్తును ఆకాంక్షించే ప్రతి ఒక్కరికీ అంకితం.రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ దార్శనికుడు రాజీవ్ గాంధీ ఈ పేరు కేవలం ఒక వ్యక్తి పేరు మాత్రమే కాదు, ఒక ఆలోచన, ఒక కల, ఒక ఆశయం. 20వ శతాబ్దిలో భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపించిన నాయకుడు, యువత ఆకాంక్షలకు గొంతుకైన నాయకుడు, సాంకేతికత మరియు శాంతి సౌభ్రాతృత్వం యొక్క బీజాలు నాటిన దీర్ఘదృష్టి గల నాయకుడు. ఆయన జీవితం, రాజకీయ ప్రస్థానం, మరియు దుర్ఘటనలో విషాదకరమైన మరణం భారతదేశ చరిత్రలో ఒక గాఢమైన అధ్యాయం.1944 ఆగస్టు 20న ముంబైలో జన్మించిన రాజీవ్ గాంధీ, భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మనవడు, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీల కుమారుడు. రాజీవ్ బాల్యం దేశ స్వాతంత్ర్య సమరం మరియు రాజకీయ ఉద్యమాల నీడలో గడిచింది. డెహ్రాడూన్‌లోని దూన్ స్కూల్‌లో విద్యాభ్యాసం, ఆ తర్వాత లండన్‌లోని ఇంపీరియల్ కాలేజ్ మరియు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య ఆయనను ఒక సామాన్య జీవితం వైపు నడిపించాయి. యువకుడిగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉండి, ఎయిర్ ఇండియాలో పైలట్‌గా జీవితాన్ని గడపాలని కలలు కన్నారు. సోనియా గాంధీతో వివాహం, రాహుల్, ప్రియాంకలతో కుటుంబ జీవితం ఆయనకు సరళత మరియు ఆనందాన్ని ఇచ్చాయి. అనిచ్ఛతో అడుగుపెట్టిన ప్రయాణం...రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించడం ఒక విధిలిఖితం. 1980లో తమ్ముడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తల్లి ఇందిరా గాంధీ పట్టుబట్టడంతో రాజీవ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1981లో అమేథీ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు.1984లో ఇందిరా గాంధీ హత్య అనంతరం, ఆయన దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో ఆయన వయసు కేవలం 40 సంవత్సరాలుభారతదేశ చరిత్రలో అత్యంత యువ ప్రధానమంత్రి. ఆధునికతకు బీజం1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ పరిపాలన ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకమైనది. సాంకేతికత, విద్య, మరియు యువత సాధికారత ఆయన దృష్టిలో ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. సాంకేతిక విప్లవం రాజీవ్ గాంధీ సమాచార సాంకేతికత ఐటి రంగానికి ఊతమిచ్చారు. కంప్యూటరీకరణను ప్రోత్సహించడం, టెలికాం విప్లవానికి పునాదులు వేయడం ద్వారా భారతదేశాన్ని 21వ శతాబ్ది వైపు నడిపించారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ స్థాపన, టెలికాం నెట్‌వర్క్ విస్తరణ వంటివి ఆయన దీర్ఘదృష్టికి నిదర్శనాలు.విద్య మరియు యువత : జవహర్ నవోదయ విద్యాలయాల స్థాపన ద్వారా గ్రామీణ యువతకు నాణ్యమైన విద్యను అందించారు. యువత రాజకీయాల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించడానికి ఓటు హక్కు వయస్సును 21 నుండి 18కి తగ్గించారు.శాంతి చొరవలు రాజీవ్ గాంధీ శాంతి స్థాపనకు ప్రయత్నించారు. పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉద్యమ సమస్యను పరిష్కరించడానికి రాజీవ్-లొంగోవాల్ ఒప్పందం, అస్సాంలో అస్సాం ఒప్పందం వంటివి ఆయన శాంతి పట్ల నిబద్ధతను చాటాయి. పంచాయతీ రాజ్ స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడానికి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరిచారు, ఇది గ్రామీణ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,వోడ్నల శ్రీనివాస్, పాక్స్ చెర్మెన్ కొత్త శ్రీనివాస్,జిల్లా కార్యదర్శులు కుడుదుల వెంకన్న,ఉదరి శంకర్,పెరవేన లింగయ్య,రాం రాజశేఖర్,ఆకుల కిరణ్,కిషన్ జి,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజి సర్పంచ్ లు ఐలి శ్రీనివాస్, ఎరుకల మధు,కర్ణ కృష్ణ,భీముని స్వామి,నాగుల రాజయ్య కాంగ్రెస్ నాయకులు రామస్వామి,అక్కపాక సది,గొల్లపల్లి శ్రీనివాస్,కాసిపేట బాపు, శ్రీపతి బాణయ్య, వికె. రవి,కుర్ర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ 2 నాటికి రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు**

**కాల్వ మరమ్మత్తు, చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలి**

**గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్,మే -21,**(నేటి శుభోదయ):** గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని, కాలువలలో నీటి ప్రవాహకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 43 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్‌లి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... మా గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, కచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేసారు. చెక్కులు అందుకుంటున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు, ప్రింట్ మరియు ఎలోక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారి అబ్దేశి సదాలక్ష్మి ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ) గణేష్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుమారి అద్దేశి సదాలక్ష్మి ఆధ్వర్యంలో భారతదేశ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సదాలక్ష్మి ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ లా చరిత్రను ఏ ప్రభుత్వాలు కేంద్రంలో ఉన్న తిరగ రాయలేమన్నాయి ఆమె ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రజల అభ్యున్నతి కోసం ప్రధానిగా ఇందిరా గాంధీ నెహ్రూ రాజీవ్ గాంధీ లు ఎనలేని కృషి చేస్తూ చివరికి దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించారని ఆమె కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా పనిచేసిన రోజుల్లో కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా కేవలం ప్రజాసేవకే అంకితమై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు దేశ పరిరక్షణ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని ఆమె కొనియాడారు. ముష్కరుల బాంబులకు తన ప్రాణాల్ని సైతం రాజీవ్ గాంధీ దేశం కోసం పణంగా పెట్టారంటే రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎంత అంకితభావంతో పనిచేసిందో మనకు అర్థం అవుతుందని అన్నారు. అలాంటి మహనీయున్ని ఈ దేశం కోల్పోవడం దేశం చేసుకున్న దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లి తరహా లోనే దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ బాటలోనే రాజీవ్ గాంధీ నడిచి దేశం కోసం ప్రాణాలర్పించారని ఆమె గుర్తు చేశారు. అలాంటి మహనీయులు ఈ కాలంలో చాలా అరుదు అని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఇతర పార్టీ నేతలే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడ్డారని ఆమె విమర్శించారు. రాజీవ్ గాంధీ చూపిన బాటలో మనందరం నడిచినప్పుడే ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని అభ్యసి సదాలక్ష్మి ఈ సందర్భంగా తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ సభ్యురాలు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులను అర్పించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఉగ్ర, ఆకుపాటి



**నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు): వరికుంటపాడు లో వెలసివున్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన రామిశెట్టి వారి వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, వధూవరులను ఆశీర్వదించిన వారిలో వాయినేని రాఘవ, నీరు కట్టు నాయబ్ రసూల్, కావేరి రసూల్, ఎన్ సాంబయ్య తదితరులు ఉన్నారు**

# అర్ధాంతరంగా సర్వే ను నిలిపివేయడంలోని అంతరార్థం ఏమిటి?

## మచ్చు పేట రైతు ముత్తె రాజయ్య

పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మే -21 నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:ఈనెల 21న సర్వేనెంబర్ (32) కు సంబంధించిన భూమి సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని నోటీసులు పంపిన సర్వేయర్ చారి అర్ధాంతరంగా సర్వే చేయడం లేదని బుధవారం ఉదయం తెలిపారని మచ్చుపేట రైతు ముత్తే రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తమ భూమి సర్వే చేయాలనే విషయం పై కలెక్టర్ కు 11-ఫిబ్రవరి-2025 న వినతి పత్రం అందజేశానని అన్నారు. తన వినతి పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి 18. ఫిబ్రవరి.25 న విచారణ నివేదిక ఆధారంగా గొర్ల రాజయ్య సర్వే. నంబర్ 30/ఏ/1, (4.11%ఇ%000) ఎకరాలు,గొర్ల కొమురయ్య సర్వే నంబర్ 30/బి/బి/బి (1.34) గుంటలు భూమి రెవెన్యూ రికార్డుల్లో ఉన్నా మోఖా మీద భూమి లేదని కలెక్టర్ విచారణలో తేలిందని అన్నారు. అయినా కాని కలెక్టర్ నీకిలీ పాసు పుస్తకాలను రద్దు పరచలేదన్నారు.లేని భూములను సర్వే చేశానని చెప్పిన డి ఐ, గణపతి, ఏడి, శ్రీనివాస్ (ల్యాండ్ అండ్ సర్వే-రికార్డు డిపార్టమెంట్) వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. తన భూమికి సంబంధించిన హద్దుల నిర్ణయం విషయంలో ఇదేమి న్యాయమని తాను 5 మే 2025న జిల్లా కలెక్టర్ ను అడగగా మీ 32 సర్వే నెం.కు హద్దులు చూపిస్తామని,మీరు మంథని ఆర్డీవో ను కలవమని



సూచించారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నేను ఆర్డీవోను కలువగా సర్వేయర్ చారీని మచ్చుపేట శివారులో గల సర్వే నెం. 32 భూమిని హద్దులు చూపించాలని ఆదేశించారని తెలిపారు.దీని ప్రకారం సర్వేయర్ చారి 21.05.2025 న మచ్చుపేట మీ భూమి మోకా పైకి వచ్చి సర్వే నంబర్ 32 హద్దులు చూపిస్తామని నోటీసులు పంపించారనీ అన్నారు. తాము సర్వేయర్ రాక కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 21.05.2025 న ఉదయం 9-15 గంటలకు ఫోన్ చేసి సర్వే నంబర్.32 లో సర్వే చేయడం లేదని తెలిపారని అన్నారు. సర్వేను అర్ధాంతరంగా ఎందుకు రద్దు చేశారని సర్వేయర్ ను అడగగా అతను తనకు డిఐ, గణపతి, ఏడి, శ్రీనివాస్ ఫోన్ చేసి 32 సర్వేనెంబర్ లో సర్వే చేయకూడదని తనను ఆదేశించారని చెప్పారని అన్నారు. పై అధికారుల ఆదేశాలను తాను పాటించాలని కూడా అన్నారని తెలిపారు. ఈ విషయంలో భూమిలేని గొర్ల రాజయ్య వద్ద నుండి డబ్బులు తీసుకుని డిఐ, గణపతి, ఏడి, శ్రీనివాస్ కుమ్మక్కై తనకు సంబంధించిన సర్వేనెంబర్ 32/ఏ/1 భూమిని సర్వే చేయకుండా లోపాయికారిగా గొర్ల రాజయ్యకు సహకరిస్తున్నారని ఆరోపించారు. వారి పై సత్వరమే శాఖపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే మోకాపై లేని భూమికి పట్టాలు కలిగి ఉండి రైతుబంధు డబ్బులు తీసుకుంటూ బ్యాంకులో పంట రుణం తీసుకుంటూ ప్రభుత్వాన్ని, బ్యాంకులను మోసం చేస్తున్న గొర్ల రాజయ్య పై చీటింగ్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మైనారిటీ మహిళ సోదరీమణులకు ఉచితంగా 200 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వాలంబనే ధ్యేయం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంత్ రెడ్డి భరోసా కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్లు తో కలిసి 200 మంది లబ్దిదారులకు అందచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.



## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 10 మందికి జరిమానా.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మే 21,(నేటి శుభోదయ ): కొత్తగూడెం కోర్టులో 10 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ముగ్గురు (3) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు అతను నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్.హెచ్. ఓ.- జి. రమణారెడ్డి కథనం ప్రకారం ముగ్గురు (3) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్య%శీ% త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ %ఖ%జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ. ఐ. జీవనరాజ్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా నాల్గురు(4) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజురు పత్రాలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే మల్రెడీ రంగారెడ్డి ..



ఇబ్రహీం పట్నం మే 21(నేటి శుభోదయ): ఇబ్రహీం పట్నం ప్రజా భవన్ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే మల్రెడీ రంగారెడ్డి ఈ రోజు ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో ఇందిరమ్మ ఇళ్ల లభిదారులకు గౌరవ ఎమ్మెల్యే మల్రెడీ రంగారెడ్డి గ ఆధ్వర్యంలో మంజూరు పత్రాలు పంపిణి చేయడం జరిగింది .. అందులో భాగంగా తులేకాలన్ గ్రామానికి 37 ఇందిరమ్మ గృహాలు మంజూరు అవ్వడం జరిగింది ఆ మంజూరైనా లభిదారులకు ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతి కారోబార్ బోడ యాదయ్య గారు ఎన్ ఎస్ యు ఐ నాయకులు బోడ విజయ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చన్న శివ, సిద్దు, శ్రీకాంత్, లబ్బిదారులు, ఆదర్ల చంద్రకళ, ఆదర్ల యాదమ్మ, బోడ వనజ, ఆదర్ల మైసమ్మ, గజ్జల కుమార్, బోడ విజయ్ కుమార్,దార సుజాత, నాగటి పద్మ , బోడ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోచింగ్ లేకుండానే 10వ తరగతి బోర్డు పరీక్షల ప్రిపరేషన్

**రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థి.**

**అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి, మే 21, (నేటి శుభోదయ ): కోచింగ్ లేకుండానే 10వ తరగతి బోర్డు పరీక్షల ప్రిపరేషన్ తో రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థి బుధవారం విడుదలైన టీఎస్ ఆర్ జె సి సెట్ అంటే తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల్లో చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామ పంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి రికార్డు సృష్టించాడు బొమ్మిశెట్టి చాణక్య అభినవ హాల్ టికెట్ నెంబర్:- 2512230033) ఎలాంటి కోచింగ్ లేకుండా పదవ తరగతి బోర్డు పరీక్షల ప్రిపరేషన్ తోనే ఈ ఘనత సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి చాణక్య అభినవ ని అభినందించారు.అంతేకాకుండా రాబోయే రోజుల్లో జరగబోవు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో మరెన్నో ర్యాంకులు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

## హలో బహుజనా చలో భద్రాచలం

**25న అద్దంకి దయాకర్ భద్రాచలం రాక.**

**రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కు భారీగా కదలిరండి...**

**జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట, మే 21, (నేటి శుభోదయ ): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడానికి భద్రాచలం పట్టణం లో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు బహుజనులు వేలాదిగా తరలిరావాలని జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు. ఈనెల 25 ఆదివారం భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా నాయకులు నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక ఉద్యమ నాయకులు, బహుజన గొంతుక, గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ప్రధాన వక్తగా ప్రసంగించనున్నారని తెలిపారు.అనంతరం నూతన ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి,మండలాల నుండి బహుజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా నాయకులు బొజ్జా రమేష్, అల్లాడి రామారావు, భద్రాచలం నియోజకవర్గం నాయకులు నెట్ అబ్బులు, రంజా సుమన్, అశ్వరావుపేట నియోజకవర్గ నాయకులు గుమ్మల గోపి, తూముపాటి శ్రీను, అల్లాడి చరణ్, అల్లాడి బాబి, తూముపాటి వెంకన్న బాబు, దమ్మపేట మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అబూజ్ అడవుల్లో ఎదురుకాల్పులు



**30 మంది మావోయిస్టులు మృతి**

**ఒక డి ఆర్ జి జవాన్ మృతి**

**మావోయిస్ట్ అగ్రనేత నంబాల హతం**

**నంబాలపై కోటిన్నర రివార్డు**

**మరో అగ్రనేత ఉన్నట్లు సమాచారం**

చింతూరు,**(నేటి శుభోదయ):** ఛత్తిస్ గడ్ రాష్టం లోని దంతివాడ -నారాయణ్ పూర్ జిల్లాల మధ్య గల దట్టమైన అబూజ్ మడ్ అడవుల్లో బుధవారం మావోయిస్టులకు భద్రతా దళాలకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో సుమారు 30 మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒక డి ఆర్ జి జవాన్ మృతి చెందగా, మరోకరు గాయపడినట్లు తెలిపారు. కాగా మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంభాల కేశవ రావు ఏలియాస్ బసవరాజు (67)మృతి చెందాడని సమాచారం.2003 అలిపిరి లో మావోయిస్టు లు ముఖ్యమంత్రి చంద్రబాబు పై పేలుడు జరిపిన సంఘటన లో కీలక సూత్రాధారిఅని ఇతని పై రు. కోటిన్నర రివార్డ్ ఉందని సమాచారం. మృతుల్లో మరో అగ్రనేత ఉన్నట్లు తెలిసింది. రెండు రోజులక్రితం నుండి అబూజ్ మడ్ అడవుల్లో మావోయిస్టులతో పాటు అగ్రనేతలున్నారని సమాచారం అందుకున్న బాధ్రత బలగాలు డి ఆర్ జి, సి ఆర్ పి యఫ్ భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఉప ముఖ్యమంత్రి, హెూమ్ విజయ్ శర్మ తెలిపారు. రూపేష్ కంటే పెద్ద కమాండర్లు వున్నారని తెలిపారు.ఇంకా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందన్నారు.ఛత్తిస్ గడ్ -తెలంగాణ సరిహద్దుల్లో వున్న కర్రెగుట్ట ల్లో 21 రోజులు పెద్ద ఆపరేషన్ జరిపి 31 మావోయిస్టులను హతమార్చడం ద్వారా భద్రతా దళాలు విజయం సాధించాయి. 21రోజుల్లో 214 మావోయిస్టు రహస్య స్తావరాలను, బంకర్లను ధ్వంసం చేసాయి. 450 ఐ ఈ డి లను స్వాధీనం చేసుకున్నారు. సవాళ్ళ తో కూడిన పరిస్థితుల్లో మావోయిస్టు లపై జరిగిన భారీ ఆపరేషన్ లో కొబ్రా, డి ఆర్ జి కి చెందిన 18 మంది జవాన్లు గాయపడ్డారు. కేంద్ర హెూమ్ అమిద్ షా 2026 నాటికి ఛత్తిస్ గడ్ ను మావోయిస్టు రహితం గా మార్చాలని నిర్ణయించిన మేరకు మావోయిస్టు ల నిర్మూలన కు భద్రతా దళాలు నిరంతరం నిమగ్నమైనాయి. నిరంతరం గాలింపు చర్యలు, పెరుగుతున్న ఒత్తిడి కారణంగా చాలామంది మావోయిస్టులు లొంగిపోతున్నారు. కాగా నిరంతరం గాలింపు చర్యలు కొనసాగుతాయని హెూం మంత్రి విలేఖరులకు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్యాల మధుసూదన్ రెడ్డి కుమార్తె.వివాహ.వేడుకల్లో మంచాల.మండలం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ఇబ్రహీంపట్నం మే 21 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం.తుర్క.యంజాల మున్సిపాలిటీ. మన్నెగూడ.వేద.కన్వెన్షన్. హాల్లో. జరిగిన.యాచారం. మండలం. సీనియర్. కాంగ్రెస్.పార్టీ. నాయకుడు. ముత్యాల. మధుసూదన్.రెడ్డి. కుమార్తె. వివాహ .వేడుకల్లో. నూతన. దంపతులు. కృతిక.ప్రశాంత్ .రెడ్డి.ని. ఆశీర్వదించిన. కాంగ్రెస్. పార్టీ. నాయకుడు. గండి.చెర్వు. మాజీ. సర్పంచ్.సంజీవ .రెడ్డి.కాంగ్రెస్.పార్టీ. మంచాల. మండలం.కిసాన్ సెల్.అధ్యక్షుడు. కావలి. బుగ్గరాములు. ముదిరాజ్. ఆరుట్ల.మాజీ. ఎంపీటీసీ. కావాలి.శ్రీనివాస్. ముదిరాజ్. కాంగ్రెస్. పార్టీ. సీనియర్.నాయకులు.మాధగోని.జంగయ్య.గౌడ్.దూసారి.బాలశివుడు.గౌడ్.మంచాల.మండలం.వైయస్.అర్.యువ.సేన.నాయకుడు.లోంగరి.యాదగిరి.తదితరులు.పాల్గొన్నారు

## నూతన వధూవరులకు పట్టాభిరామ్ ఆశీస్సులు




కల్లూరు, (నేటి శుభోదయ): కల్లూరు మండలం యర్రబంజర గ్రామంలో బుధవారం గుగులోత్ శ్రీను అన్న కుమార్తె అక్షయ వివాహం హరీష్ తో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పిల్లలు, పాపలతో కలసి ఆనందంగా జీవించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకకు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల యువజన శాఖ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, నాయకులు కళ్యాణ్ కిషోర్, మోర్తల పిచ్చిరెడ్డి, బాలు, రాజా మౌర్య చంద్ర, ఇర్ఫాన్, సాయి మాధవ్, నవీన్, ప్రమోద్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. వివాహ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామ యువతతో పట్టాభిరామ్ ప్రత్యేకంగా ముచ్చటించి, విద్య, ఉద్యోగ అవకాశాలపై చర్చించారు.

## శాంతి, మత సామరస్యాన్ని కాపాడండి : ఎం డి సలాం



ఖమ్మం,(నేటి శుభోదయ): దేశంలో ఖమ్మం నగరానికి ఒక విశిష్ట స్థానం ఉందని అనేక దశాబ్దాలుగా గూడు కట్టుకున్న శాంతి మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం నగరానికి ఒక విశిష్టత ఉందని చైతన్యానికి, మత సామరస్యానికి, అభ్యుదయ భావజాలానికి ఖమ్మం ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఒకట్రెండు ఘటనలు చూసి ఏదో జరిగిపోతుందని ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేయవద్దన్నారు. మత విద్వేషాలకు ఖమ్మంలో స్థానం ఆలేదన్నారు. కొన్ని అరాచక శక్తులు మత ఉన్మాదులు ప్రజల మధ్య ఉన్న సద్భావన వాతావరణాన్ని చెడగొట్టేందుకు ఇప్రయత్నిస్తున్నారని ఇటువంటి శక్తులు, వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ కఠినంగా వ్యవహరించాలని సలాం కోరారు. ఇటీవల టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించి పోలీస్ పాత్ర ప్రశంసనీయమని సలాం తెలిపారు. ఏ మతం వారైనా భారతీయులేనని సోదర సమానులుగా భావించి నడుచుకుంటే ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావుండదన్నారు. ఒకరిద్దరి కారణంగా ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పుడు ఇరు వర్గాలు సమన్వయం పాటిస్తే సమస్య దూరమవుతుందని సలాం తెలిపారు.

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే.... డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ మండలంలోని డిచ్పల్లి,ధర్పల్లి,బోర్గం (పి)లలో పలు శుభకార్యాల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి హాజరయ్యారు. గూడ శ్రీనివాస్ రెడ్డి యొక్క కుమారుని వివాహం (శ్రావ్య గార్డెన్స్) లో,అంతిరెడ్డి నర్సా రెడ్డి కుమారుని వివాహం ఎస్ ఎల్ జి గార్డెన్స్ లో,నీరడి లక్ష్మణ్ యొక్క కుమారుని వివాహం జి- కన్వెన్షన్ డిచ్పల్లి లో,ఒడ్డెటి గంగాధర్ యొక్క కూతురు వివాహం అమృతా గార్డెన్స్ లో,నిమ్మల సాయిరెడ్డి కూతురు వివాహం మోటాటి రెడ్డి కళ్యాణ మండపం బోర్గాం(పి)లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,నూతన దాంపత్యం సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. రూరల్ ఎమ్మెల్యే వెంట డి సి సి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు వాసు బాబు,శ్యామ్ సన్,ధర్మ గౌడ్, సాంపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ) నందిపేట్: భారతరత్న,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రతినిధులు మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినంగా గుర్తించడంతో పాటు,దేశ భద్రత,శాంతి,సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఫుడ్ కమీషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు(నేటి శుభోదయ):ఆమనగల్లుపట్టణంలో శ్రీశైలం జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని జి.ఎస్.ఆర్ యువసేన చలిచీమల సతీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్య నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ కార్యకర్తలు మరియు జి.ఎస్.ఆర్ అభిమానుల నడుమ కేక్ కట్ చేయటం జరిగింది.ఈ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సురమళ్ళ సుభాష్,రమేష్ నాయక్,యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్,తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చందు,జహంగీర్,సైదులు గౌడ్,చలిచీమల సతీష్,జగన్,రమేష్,మహేష్ నేత,సురిగిమల్ల శేఖర్,రాములు,గోరటి భరత్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి

### ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ పరిస్థితి, పలు ప్రాంతాలలో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్ల తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### పీస్ కమిటీ సమావేశంలో రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ రాజు



ఖమ్మం,(నేటి శుభోదయ): మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని రూరల్ సీఐ రాజు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం రూరల్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ బక్రీద్, హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి రూరల్ , ఏదులాపురం పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎడిటింగ్ చేసి విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్ధన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్బంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. ఈసమావేశంలో పాల్గొన్నారు.



## ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి

### పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు

### వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, (నేటి శుభోదయ): ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా



నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా ఉషారాణి , సాయి ప్రణీత్ దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప



చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శు



భాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

### ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం నగరానికి చెందిన పోట్ల రమేష్ మధు ల తనయ నేహా అభినవ్ ల వివాహ మహోత్సవ వేడుక ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఏసీ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తన సంస్థ బృందంతో కలిసి హాజరై నూతన వధూవరులు నేహా-అభినవ్ లను ఆయన ఆశీర్వదించారు. నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్ట్ జానీపాషా, గౌస్ తదితరులున్నారు.

## ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయ్ కుమార్:మే 21 (నేటి శుభోదయ): మాక్లూర్ మండలంలోని గొట్టుముక్కుల గ్రామ పంచాయతీ కార్యదర్శి కట్కం గంగమోహన్‌ను రూ.18,000 లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఓ ఫిర్యాదుదారునికి హౌస్ నంబర్,అసెస్మెంట్ నంబర్ కేటాయించేందుకు నిబంధనలు ఉల్లంఘిస్తూ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ముందుగా రూ.20,000 డిమాండ్ చేసిన కార్యదర్శి,ఆ తర్వాత రూ.18,000కి తగ్గించాడు.ఈ మొత్తాన్ని తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. తన ఉద్యోగాధికారాలను దుర్వినియోగం చేస్తూ అక్రమ లాభం కోసం లంచం తీసుకున్న ఆయనను అరెస్ట్ చేసి,నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లంచం డిమాండ్ చేసే అధికారులపై సమాచారం ఇవ్వాలనుకునేవారు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయవచ్చు.వాట్సాప్ (9440446106),ఫేస్‌బుక్ , ఎక్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ హామీ ఇచ్చింది.

## భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో పైలెట్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం,(నేటి శుభోదయ): భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం -2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు. గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని,






దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో పెడుతుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్



కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని



అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళి

## రాజీవ్ గాంధీ సేవలను కొనియాడిన రూరల్ ఎమ్మెల్యే....భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ) : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశంలోని నిరుపేదల కోసం ఎంతో కృషి చేశారని రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు.. ఆయన ఆశయాలను ప్రతి నాయకులు,కార్యకర్త లు స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దేశంలో టెక్నాలజీని పెంపొందించడంతోపాటు, యువతకు18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు.దేశం కోసం తన ప్రాణాలను అర్పించి ప్రపంచం దృష్టిలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్,నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్,కాంగ్రెస్ నాయకులు వాసుబాబు,ధర్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శెట్టి రంగారావు





ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం వైరా రోడ్డులోని ఏస్.ఆర్.గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నేహా-అభినవ్ రెడ్డిల పెళ్లి బుధవారం ఉదయం ఘనంగా జరిగింది.పోట్ల రమేష్, మధు దంపతుల కనిష్ఠ పుత్రిక నేహా పెళ్లి కొణతం నరేందర్ రెడ్డి - పద్మలత దంపతుల ఏకైక పుత్రుడు అభినవ్ రెడ్డితో జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి,కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగారావు,ఆయన మిత్రులు పోట్ల నాగేశ్వరరావు,బానోత్ భిక్షపతి నాయక్,గుండపనేని నాగేశ్వరరావులతో పాటు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జిల్లా మహానాడు ఏర్పాట్ల పరిశీలన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే





నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): ఈనెల 23న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహానాడు కార్యక్రమాన్ని నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ , కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి , నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గారు తదితరులు ఏర్పాట్లపై సుధీర్ఘంగా చర్చించారు. కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాల్సిన వసతులపై సమీక్షించారు. సదుపాయాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే జిల్లా మహానాడులో తీర్మానించాల్సిన అంశాలపై వారు చర్చించారు.

# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి అగ్రస్థానం




ఖమ్మం, (నేటి శుభోదయ): టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు.




ఈ ఫలితాల్లో షాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు



ఖమ్మం,(నేటి శుభోదయ): గత ఏడాది డిసెంబర్ నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును చేదించడంలో కీలకమైన పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు.

# ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాలకు పెద్ద పీట

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్లు(నేటి శుభోదయ): రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి



అన్నారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లిలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి పాల్గొని గ్రామంలోని పురవీదుల నుండి అంబేద్కర్ కూడలి వరకు పాదయాత్రగా చేరుకున్నారు.అనంతరం అక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,అంబేద్కర్



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహనపెంచడమేలక్ష్యంగాఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలు,అధికారులతో కలిసి అర్హులైన వారికి ప్రొసీడింగ్ లు అందజేశారు. భూమిపూజ, శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు.గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట మున్సిపాలిటీ కమీషనర్ శంకర్, ఎంపీడీఓ కుసుమ కుమారి,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# అది పేరు పొందిన వరంగల్ నీట్ కళాశాల లో ఎంటెక్ టు నక్సలిజం

ఖమ్మం,(నేటి శుభోదయ): ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు మరో పేరు బసవరాజు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. బీజాపూర్ ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

### నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి : అమిత్ షా

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.



### గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు మరో పేరు బసవరాజు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

### నీట్ ఎంటెక్ టు నక్సలిజం

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని కాకతీయ రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

### అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# ఎన్నికల అనంతరం తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

## నిజామాబాద్ చేరిన వి. గంగాధర్‌కు ఘన సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): లోక్‌సభ ఎన్నికల కోడ్ లో భాగంగా నిర్మల్,జగిత్యాల,కామారెడ్డి జిల్లాలకు తాత్కాలికంగా బదిలీ అయిన నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు తహసీల్దార్లు తిరిగి తమ పూర్వ జిల్లా నిజామాబాద్‌కు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో బుధవారం ఉత్తర్వులు జారీ చేసి,ఈ తహసీల్దార్లకు మండలాల వారీగా కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. జిల్లా పరిపాలన సాఫీగా సాగేందుకు వీరికి మళ్లీ బాధ్యతలు అప్పగించారు ఈ క్రమంలో నిర్మల్ నుండి నిజామాబాద్‌కు బదిలీ పై వచ్చిన నాయబ్ తహసీల్దార్ వి.గంగాధర్ కి బుధవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని గంగాధర్ సేవలను ప్రశంసించారు. నిజామాబాద్‌లో గతంలో నిర్వహించిన అనుభవాలను గుర్తుచేసుకుని తిరిగి జిల్లాలో పనిచేసే అవకాశం కలగడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

### పోస్టింగ్‌లు పొందిన తహసీల్దార్లు:

1. ఎల్.వీర్ సింగ్ - చందూర్,2. సతీష్ రెడ్డి - డిచ్‌పల్లి,3. ప్రసాద్ - కమ్మర్పల్లి,4. శాంత - ధర్పల్లి,,5. శ్రీనివాస్ %- వేల్పూర్,6. ముంతాజ్‌బుద్దీన్ - ముప్కాల్,7. వెంకటేశం - ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం,8. ధన్వాల్ - కలెక్టరేట్ సూపరింటెండెంట్

# ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం జాతీయ రహదారిపై మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద పూలతో అలంకరించారు



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం జాతీయ రహదారిపై మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద పూలతో అలంకరించారు.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులతో కలిసి పూలమాలేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకున్న సహసోపేత నిర్ణయాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ....

## అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 65 మందికి 27,51,200 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు.... ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే సెక్రటరేట్ కి పంపించి చెక్కుల జారీ విషయంలో జాప్యం లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు,20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.భాదితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గడిసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## గ్రంథ పాలకుడు డి కోటేశ్వరరావు



నేటి శుభోదయం (దాసరిశ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో



బుధవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసే క్రమంలో వారికి తెలుగులో నచ్చిన జాతీయ నాయకుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రతిరోజూ పిల్లలను గ్రంథాలయానికి పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు కృతజ్ఞలు తెలిపారు.చివరిగా అడగకుండానే పిల్లలకు దాత బాపనపల్లి చెంచయ్య వారి ధర్మ పత్ని కామాక్షమ్మ స్నాక్స్ పంచిపెట్టి వారి ప్రేమకు పాత్రులైనారు.దాతకు గ్రంథపాలకుడు ధన్యవాదాలు తెలిపారు .

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

**జెడ్ ఉప్పలపాడు లో సీతారాముల కళ్యాణోత్సవ వేడుక**

**తిలకించేందుకు తరలివచ్చిన ప్రజలు**

**హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు**



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): వలేటివారిపాలెం మండలం జెడ్ ఉప్పలపాడులో సీతా రాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



కల్యాణో త్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చారు. రామాలయంలో నిర్వహించిన వేడుకలో భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకుడు రవీంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి అక్షింతలు, తీర్థ ప్రసాదలను అందజేశారు.

## చలో కలెక్టరేట్ మే 30న -గ్యారంటీ చట్టం కావాలి

**మహానేత దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిర్మాత 40వ వర్ధంతి ని పురస్కరించుకొని**



ఇబ్రహీంపట్నం మే 21(నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని మల్కీస్ గూడ గ్రామ కూలీలు పేదల ఆశ జ్యోతి కూలీల కోసం గ్యారంటీ చట్టం కావాలని సంఘం పెట్టి దాశాబ్దాల పాటు పోరాటం చేసిన మహా నేత సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టాన్ని కాపాడు కుందాం మే 3%ా% న కలెక్టర్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయలని మల్కిజ్ గూడా ఉపాధి కూలీలకు పిలుపు ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధక్షులు పి అంజయ్య మాట్లాడుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ సుందరయ్య గారు 1930 లో సంఘం పెట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం గ్యారంటీ చట్టం కావాలని దశాబ్దాల పాటు పోరాటం చేసిన మహా నేత సుందరయ్య గారి అయన ఆశయ సాధన కోసం 2005 లో వామపక్షలు పోరాడి సాధించిందే ఉపాధి హామీ చట్టం. రెక్కడితే డొక్కనిండని గ్రామీణ ప్రజలకు కరువులో ఆసరాగా ఉంటున్న ఉపాధి హామీ చట్టన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసివేసే పనిలో భాగంగా అనేక మార్పులు చేసిందే కాకుండా నెలలు గడిచిన డబ్బులు రాకపోవడం గతంలో ఉలిలకు తోడుగా ఉన్న వాటిని రద్దు చేయటం లాంటివి పొమ్మన లేక పొగ పెట్టె పద్దతుల్లో ప్రభుత్వం వ్యహరిస్తుంది . ఉపాధికూలీల సమస్యల పరిస్కారం చట్ట రక్షణ కోసం ఈనెల 30 న కలెక్టర్ ముందు జరిగే మహా ధర్నాలో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బి సత్య నారి మహేందర్ రాములు మహేష్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఉగ్ర, పువ్వాడి, యారవ, బొల్లా,పిడుగు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు జరిగిన కొండా వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ నరసింహారావు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో వాయినేని రాఘవ, కావేరి రసూల్, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుత్తి మహేష్, వీరబాబు తదితరులున్నారు

## జాబ్ మేళా కోసం ఇంటింటి ప్రచారం



ఏన్కూరు, **(నేటి శుభోదయ):** ఏన్కూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ బానోత్ రామ్ కి ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ సిబ్బంది కలిసి ఈనెల 24 న వైరా లో జరిగే జాబ్ మేళా కోసం ఏన్కూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాబ్ మేళా లో నిరుద్యోగులు పాల్గొని





ఉద్యోగ అవకాశాలు పొందాలని ఇంటింటి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు చక్కటి అవకాశమని ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని, జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ రవి, బూ దూరి గాంధీ, పూర్ణ కంటి కోటి, తదితరులు పాల్గొన్నారు.

## నందిపేటలో హత్యాయత్నం

**గాయాలతో కుప్పకూలిన బాధితుడు.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): నందిపేట్ నందిపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న బస్ డిపో ఆవరణలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఓ యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. నందిపేట్ ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం కల్లు డిపోలో మద్యం సేవిస్తున్న ఏడుకొండ రమేష్కు గుర్తుతెలియని వ్యక్తులతో ఘర్షణ జరిగింది,ఆ తర్వాత బస్ డిపో ఖాళీ జాగా లో దుండగులు అతనిపై రోకలిబండలతో దాడి చేసి తల భాగంలో,గొంతు వద్ద తీవ్ర గాయాలు కలిగించారు. గాయాలతో అపస్మారక స్థితిలో పడిపోయిన రమేష్ను వదిలేసి వెళ్ళిపోయారు అయితే ఉదయం గ్రామస్తులు మూలుగుతున్న బాధితున్ని గ్రామస్తులు చూసి 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న నందిపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.ఈ ఘటన రాత్రి సమయంలో జరిగినట్లు అనుమానిస్తున్నారు,గొడవకు కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.గాయపడిన ఏడుకొండ రమేష్ లోకేశ్వర్ మండల కేంద్రానికి చెందినవాడిగా భావిస్తున్నామని,అతని ఆరోగ్య పరిస్థితి గురించి ఇంకా స్పష్టత లేదని అన్నారు. బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ

**బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): భారత రత్నా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు ఆ మహనీయుడి చిత్రపటానికి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా వినాయక్ నగర లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర



సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త అని,ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి



దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారు అని,జాతీయ విద్య విధానం అమలు చేసి దేశాన్ని ముందుకు నడిపిన విద్యావేత్త అని కొనియాడారు.40 ఏళ్ల వయసులోనే దేశానికి ప్రధాని అయిన గొప్ప నేత అని,దేశ మొదటి ప్రధాని నెహ్రూ మనుమడిల,ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడిగా గొప్ప పేరు ఆయనకు ఉంది అని అన్నారు.అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి ఐదేళ్ల పాటు ఆయన సేవలు అందిస్తూ అభివృద్ధి చేశారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అటల్ బిహారి వాజ్పేయ్ ఆరోగ్యం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక సహాయం మంజూరు చేసిన చరిత్ర రాజీవ్ గాంధీ గారిది.ఇవాళ కేంద్రంలోని బీజేపీ ప్రధాని రాజీవ్ గాంధీపై అవాకులు చెవాకులు పెలుస్తున్నారు అని, నరేంద్రమోడి ఒక ప్రధాని స్థానంలో ఉంటూ అనాల్సిన మాటలు కావు అని,ఆయన తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని ఎవరు చెరిపివేయ లేరన్నారు. యాంటి డిఫెక్షన్ లా ద్వారా పార్టీ ఫిరాయింపులను కట్టడి చేశారని,పాలనలో తాతను, నిర్ణయాల్లో తల్లిని జ్ఞాపకం తెచ్చేలా చేస్తూనే తనను తను అరుదైన నాయకుడిగా మార్చుకున్న గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. విదేశీ విధానాన్ని విజయంతంగా అమలు చేస్తూనే,ఎన్నో దేశాలతో సత్సంబంధాలు మెరుగుపరిచారని,ఇవాళ ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన ఆశించిన సమాజం వాస్తవం రూపంలో కనిపిస్తుంది అని,ఎన్నటికి రాజీవ్ గాంధీ రూపం ప్రజల్లో ఉంటాయని,ఆయన ఆశయాలు ఆలోచనలు అందిపుచ్చుకుని యువకులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మాజీ పిసిసి కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు గోపి,రాష్ట్ర ఎన్ఎస్యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,పోల ఉష,పుప్పాల విజయ,సుభాష్ జాదవ్,సలీం,అవిన్,సంగెం సాయిలు,యెండల కిషన్,నికిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విశ్వ విద్యాలయంలో తెలుగు శాఖ అధ్యాపకుల వార్షిక సదస్సు విజయవంతం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 21 (నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ అధ్యాపకుల వార్షిక సదస్సు ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల సెమినార్ హాల్లో విభా గాధిపతి సిహెచ్.లక్ష్మణ్ చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించి ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మొదటిగా మాతృభాష తెలుగుగా ఉన్న తెలంగాణలో తెలుగు భాషకు అన్ని స్థాయిల్లో తప్పకుండా ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఈ సమావేశం లో వివిధ కళాశాలలఅధ్యాపకులు అభిప్రాయపడ్డారు. డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు ద్వితీయ భాషగా తెలుగు,మూడు సంవత్సరాలు,20 క్రెడిట్స్తో ఉంది,కానీ వచ్చే విద్యా సంవత్సరం నుంచి దాన్ని రెండు సంవత్సరాలకు తగ్గించి, 12 క్రెడిట్స్కు పరిమితం చేయాలని ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఇటీవల జరిపిన ఆన్లైన్ సమావేశంలో నిర్ణయించారు.దీన్ని ఈ సమావేశం ముక్తకంఠంతో ఖండించింది. యుజిసి నిబంధనలను అనుసరించి భాష,సాహిత్యాలలో పి.జి. కోర్సు చేయాలంటే డిగ్రీ స్థాయిలో తప్పనిసరి 20 క్రెడిట్లు ఉండాలనే నియమముందని గుర్తు చేసినారు. డిగ్రీ స్థాయిలో తెలుగు సబ్జెక్టును కోర్ సబ్జెక్టుగా దోస్త్ లో సోషల్ సైన్సెస్,కామర్స్ కోర్సులలో బకెట్ సిస్టంలో చేర్చాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు తెలుగు చదువుకునే అవకాశం కల్పించాలన్నారు.3 సంవత్సరాల డిగ్రీలో సీబీఎస్ పద్ధతి



అమలులో ఉంది కనుక బిఎస్సీలో కూడా తెలుగు ఒక కోర్ సబ్జెక్టుగా అందించి,ఆసక్తి ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం మాతృభాషలో విద్యాబోధన ప్రాధాన్యాన్ని నొక్కి చెబుతూ,కొత్త జాతీయ విద్యా విధానాన్ని రూపొందించిందన్నారు.మెడికల్,ఇంజనీరింగ్ లాంటి శాస్త్రాలను కూడా ఆయా మాతృభాషల్లో బోధించాలని జాతీయ విద్యా విధానం సూచించిందన్నారు.కేంద్రీయ, నవోదయ పాఠశాలల్లో తెలుగు అధ్యాపకుల ఎంపిక విధానంలో డిగ్రీ స్థాయిలో 3 సంవత్సరాలు వరుసగా తెలుగు చదివి ఉండాలనే నియమం ఉంది.ఒక వేళ ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తెలుగు అధ్యాపకుల నియామకాల్లో వారు అనర్హులుగా మారిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సెస్ లలో చదివే విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ డిగ్రీ కోర్సు పద్ధతిలోనే మూడు సంవత్సరాలు,20 క్రెడిట్లలో కొనసాగాలన్నారు. తెలుగు భాషను "ఉద్యోగం" అనే దృష్టి కోణం నుంచి చూడడం ప్రభుత్వాలు మానుకోవాలి.భాష,ఆ భాష వర్గీయుల సాంస్కృతిక ప్రతిబింబం వారి ఆలోచనల సంపుటి.భాష,సాహిత్యాలను బోధించడం అంటే ఆ ప్రాంత నైతిక విలువల్ని తర్వాతి తరాలకు అందించడం. విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి సాహిత్య బోధన ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య కే. లావణ్య,ఆచార్య పి.కనకయ్య వివిధ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్ల శ్రీరామ్ యాదవ్ కు మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ అవార్డు

**సత్కారించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రతేక సలహాదారులు ఎం. డి. షరీఫ్**




విజయవాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి,అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే మంచి మనస్తత్వం ఉన్న మహోన్నత వ్యక్తి వీర్ల శ్రీరామ్ యాదవ్ ని మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ నేషనల్ అవార్డు తో సత్కారించడం అభినందనీయమని రాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘ అధ్యక్షుడు కె. ప్రసాద్ అన్నారు బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జ్ఞానీ జైల్ సింగ్ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పాత్రికేయులకే గర్వకారణ మన్నారు.సీనియర్ జర్నలిస్ట్ వీర్ల శ్రీరామ్ యాదవ్ ను మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ అవార్డు తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు ఎండి షరీఫ్ సత్కారించడం అభినందనీయమని అన్నారు. ఎ. పి. జే. యు. రాష్ట్ర అధ్యక్షులు వేణు మాట్లాడుతూ పాత్రికేయులకు ఎటువంటి కష్టం వచ్చినా నేను ఉన్నాను అని పలికే వ్యక్తి వీర్ల శ్రీరామ్ యాదవ్ అని అటువంటి వ్యక్తికి ప్రతిష్టాత్మక జ్ఞానీ జైల్ సింగ్ అవార్డు ఇవ్వడం పాత్రికేయులకు గర్వకారణమని అన్నారు. గుంటూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలే తన సమస్యగా భావించి పరిష్కారం అయ్యేవరకు పట్టువదలని విక్రమార్కుడిలా సమస్యని సాధించే వ్యక్తి శ్రీరామ్ యాదవ్ అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## ధన్వాడలో మాజీ ప్రధానమంత్రి వర్ధంతి వేడుకలు

**ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ( చేరాల రవీందర్, మంథని ఆర్సి ఇంచార్జ్ )**



మంథని / కాటారం, మే -21,**(నేటి శుభోదయ):** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని బుధవారం జయశంకర భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ స్వగ్రామంలో ఆ మహనీయుడి చిత్రపటానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన మార్గ నిర్దేశంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, ఎన్నో మైళ్లు రాళ్లను చేరుకుందని వివరించారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.



## రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : 8 వ కాలనీ - 22: మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. గుండేటి రాజేష్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేసినారు.ఈ కార్యక్రమంలో ...డివిజన్ల అధ్యక్షులు. మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, అనుము రాములు,దేవనపల్లి చక్రపాణి,టి .సాగర్,మెతుకు అవినాష్ మెరుగు రాజేశం.దిద్ది లక్ష్మన్, తూట్ల శ్రీనివాస,రమటెకు నరేష్ గుడిసల్ల రాకేష్,బామండల నవీన్, మండల తిరుపతి,రాజేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేము మోనార్క్ లం ఏమైనా చేస్తాం

**లేనిది కూడా ఉన్నట్టు సృష్టిస్తాం**

**కూసుమంచి కేంద్రంగా అక్రమ రిజిస్ట్రేషన్లు**

ఖమ్మం,**(నేటి శుభోదయ):** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కూసుమంచి మండల పరిధిలో అక్రమ రిజిస్ట్రేషన్లకు హద్దు అదుపు లేకుండా పోతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్ ఒకరిది రిజిస్ట్రేషన్ మరొకరిది అన్న కోణాలలో అనేక ఊహగానాలు వినిపిస్తున్నాయి. ఎవరా ప్రబుద్ధులు డాక్యుమెంట్లు, గతంలో కూసుమంచి పరిధిలో గల ఎలాంటి నిర్మాణాలకు కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనేది లేకుండా పోయింది. తర్వాత క్రమంలో జీవో నెంబర్ ఆధారంగా ఇళ్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్టార్ట్ చేసి దాని ద్వారా కూసుమంచి పరిధిలో ఉన్న నివాసాలకి బ్యాంకులో నుంచి రుణాలు పొందే సౌకర్యం కల్పించారు. దీన్ని అదునుగా చేసుకొని కొంతమంది ప్రముఖులు ఉత్తమ ప్రబుద్ధులు కలిసి వారికి నచ్చిన విధంగా అధికారులతో సాహిత్యంగా ఉంటూ ఎప్పటియో పాత పురాతన పేపర్ లని సృష్టించి ఒరిజినల్ అవును కాదు కూడా తెలియని పరిస్థితి, గతంలో పనిచేసిన సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది చేతివాటంతోనే ఇలాంటి ప్రక్రియలు జరిగినట్లు ఊహాగానాలు అనేక వినిపిస్తున్నాయి. చెయ్యి తడిపితే కానీ ఎలాంటి పత్రాలు కూడా ముందుకు జరిగే పరిస్థితి ఉంది అని కూడా కూసుమంచి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి కి ఘన చరిత్ర ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ బాధ్యతలు స్వీకరించి నాటి నుంచి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఎన్ని జరిగాయి, వాటిలో ఎన్ని అసలు, ఎన్ని నకిలీ వి, తెలవాల్సిన అవసరం కూడా ఉంది మరి. కూసుమంచి లో రిజిస్ట్రేషన్ పేర్ల మీద జరుగుతున్న స్కాంతో చరిత్ర మసక భారే పరిస్థితి కూడా ఉంది. రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న వారిపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## కొత్వాలగూడ సర్వే నంబర్ 1.4.5బుధన్ భూమిలో అక్రమ నిర్మాణాలు తొలగించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



శంషాబాద్ ప్రతినిధి.మే21(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తవాళ్లు కూడా గ్రామంలో సర్వే నంబర్ 1 4 5 లో భూదాన్ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి ప్రవీణ్(మీట్టు )ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులంతా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఓట్లు విలువ చేసే భూదాన్ భూమిలో కొందరు కబ్జార్ ఆయిల్ కావాలని ఆ స్థలాన్ని కాజేసేందుకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా మంత్రికి తమ గోడును వెళ్ళబుచుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా సర్వే నంబర్ 1 2 5 లో జెసిబిల సహాయంతో భూమిని చదును చేసి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలను కూల్చివేసి కోట్లు విలువచేసే భూదాన్ స్థలాన్ని పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. వారు విన్నవించారు.ఇట్టి స్థలం బుధన్ లో ఉన్నది ఇభూమికి సంబంధించిన పత్రాలను మంత్రికి సమర్పించిన వినతిపత్రం తో జత పరిచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలోనే కొత్వాలు కూడా లోని భూదాన్ సర్వే నంబర్ 1 2 5లో సర్వే నిర్వహించి కబ్జాక్ గుర్తైతే కబ్జారాయుళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొత్తల్లుడు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్. మాజీ వార్డు సభ్యులు, కొత్త కాపు నరసింహ రెడ్డి, శేఖర్ గుప్తా, నీరటి నరసింహ, పత్తి నర్సింగ్, చేవెళ్ల రాజేష్, పత్యాల ఎలీషా, అల్వాల అంజయ్య, గ్రామస్తులు గంధం రవీందర్, ఆర్ శ్రీనివాస్ యాదవ్, పొడిచెర్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో మల్లు నందిని ప్రత్యేక పూజలు



ఏన్కూర్,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల పరిధిలోని గార్లఒడ్డు, నాచారం దేవాలయాలలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ప్రత్యేక పూజలు చేశారు.తొలుత గార్లఒడ్డు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మల్లునందిని నాచారం శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గార్లఒడ్డు, నాచారం గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లునందినికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## అరాచక పాలన.. భయపెట్టి పాలించడం మూర?త్వం..!



**అమరావతి,:** ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందన్న ఆయన.. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర?త్వం అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ఫైర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. కాగా, ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొండి.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సంచలన ఆరోపణలు..

### సోనియా, రాహులే కీలకం!



**న్యూఢిల్లీ,:** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు గుప్పించింది. ఈ నేరంలో వీరు 142 కోట్ల రూపాయల లబ్ధి పొందారని పేర్కొనింది. ఈరోజు ఢిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ తరపు లాయర్ ఈ వాదనలు వినిపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో సోనియా, రాహుల్ గాంధీలకి గతంలో పలుమార్లు ఈడీ అధికారులు విచారణ చేశారు. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి నడిపించారన్న ఫిర్యాదులతో ఈడీ, సీబీఐ విచారణ చేపట్టింది. సీబీఐ దర్యాప్తు మధ్యలోనే నిలిచిపోయినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం ఇంకా కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబర్లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు స్టార్ట్ చేసింది. కాగా, ఇందులో భాగంగా ఢిల్లీ, ముంబై, లక్నో భవనాలకు ఈడీ నోటీసులు అంటించినట్లు తెలిపింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని వెల్లడించింది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని చెప్పింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ కొనసాగుతుంది అన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. అందులో కాంగ్రెస్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను వెల్లడించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేయగా.. దీనిపై తాజాగా విచారణ కొనసాగింది.

## తిరువూరు కౌన్సిలర్లను అభినందించిన వైఎస్ జగన్

**వైఎస్ జగన్‌ని కలిసిన తిరువూరు కౌన్సిలర్లు**

**తమపై టీడీపీ నేతల దాడి, దౌర్జన్యం వివరించిన కౌన్సిలర్లు**

**కూటమి సర్కార్ అరాచకాలను ధీటుగా ఎదుర్కొందామన్న వైఎస్ జగన్**

**చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుంది**

**టీడీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా నిలిచినందుకు అభినందనలు**



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరువూరు కౌన్సిలర్లు బుధవారం కలిశారు. తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా తమపై టీడీపీ నాయకుల దాడి, దౌర్జన్యం గురించి వైఎస్ జగన్‌కు కౌన్సిలర్లు వివరించారు. పోలీసులు, కూటమి నేతలు, టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన తీరును పార్టీ నేతలు వైఎస్ జగన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బరితెగించి అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను, దాష్టికాలను ధీటుగా ఎదుర్కొందామన్నారు. చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందన్న వైఎస్ జగన్.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు.

## కరోనా కేసుల్లో మరో కొత్త వేరియంట్..



**న్యూఢిల్లీ,:** కొవిడ్ మహమ్మారి పలు రకాలుగా రూపాంతరం చెందుతోంది. ఒక్కో వేరియంట్ ఒక్కో విధంగా ప్రజల ప్రాణాలను హరించి వేస్తోంది. చైనాలో ఇటీవల వెలుగులోకి వచ్చిన కరోనా కేసుల్లో మరో కొత్త వేరియంట్ బయటపడినట్లు తెలుస్తోంది. అక్కడ ఓ 8 ఏళ్ల చిన్నారి మృతితో ఈ కొత్తరకం వైరస్ గురించి ఆరోగ్య నిపుణులకు అర్థమైంది. చైనాలో ఓ 8 ఏళ్ల చిన్నారి కొవిడ్-19 వైరస్‌తో మృతి చెందింది. ఆ చిన్నారి మెదడులోకి కరోనా వైరస్ వెళ్లింది. దీంతో ఆ పాప చావుకు ముందు కోమాలోకి వెళ్లిపోయింది. అలా కొద్దిరోజులకు మృతి చెందింది. దీంతో ఇదో అరుదైన వేరియంట్ గా అక్కడి వైద్యులు అభిప్రాయపడుతున్నారు. వైద్యులు తెలిపిన ప్రకారం.. ఆ చిన్నారికి మొదట జ్వరం వచ్చింది. చర్మంపై దురదలు,కాళ్లు, చేతులపై దురదలు వచ్చాయి. తలనొప్పి తీవ్రంగా ఉంది. వాంతులు చేసుకుంది. వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమె బ్రెయిన్ లోకి కొవిడ్ వైరస్ వెళ్లినట్లు వైద్యులు ధృవీకరించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఆమె కాళ్లు చేతులు వంకర్లు తిరిగాయని వైద్యులు పేర్కొన్నారు. కొవిడ్-19 సోకడం వల్ల ఆమె అరుదైన బ్రెయిన్ డిసార్డర్ బారిన పడినట్లు తెలిపారు. చిన్నారికి చైనాలోని గువాంగ్ జో వుమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి నిర్ధారించారు. ఎక్యూట్ నెక్రోటైసింగ్ ఎన్ సెఫలోపతి అనే బ్రెయిన్ డిజార్డర్ కారణంగా చిన్నారి కోమాలోకి వెళ్లినట్లు అభిప్రాయానికి వచ్చారు. కొవిడ్ 19 సోకడంతోనే ఈ బ్రెయిన్ డిజార్డర్ వచ్చినట్లు తెలిపారు. కొవిడ్ వైరస్ మెదడులోకి వెళ్లడం ద్వారా న్యూరో సంబంధిత సమస్యలు తలెత్తుతాయని వైద్యులు భావిస్తున్నారు. గువాంగ్ జో వుమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ ఆస్పత్రి వైద్యులు.. ప్రస్తుతం చిన్నారులకు కొవిడ్ నుంచి రక్షణ అనే అంశంపై అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

# తెలుగుదేశం పార్టీ కి మహానాడు పండుగ వంటిది

**ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు**

**నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా పాల్గొన్న టిడిపి శ్రేణులు.**

**పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే రాము ప్రసంగం**

**వైకాపా అరాచక వాదులకు శంకరగిరి మాన్యాలే గతి**



గుడివాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహానాడు పండగ వంటిదని ఆర్టీసీ చైర్మన్, టిడిపి అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. బుధవారం రాత్రి గుడివాడ పట్టణంలోని వీకేఆర్ అండ్ వి ఎన్ బి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గస్థాయి టీడీపీ మినీ మహానాడు ఘనంగా జరిగింది. మహానాడులో నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు,పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము మరియు పార్టీ నాయకులు పూలమాలలతో నివాళు



లర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహానాడు సభలో కొనకల్ల నారాయణరావు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నిజమైన పండుగ అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు.జగన్ హయాంలో రాష్ట్రంలోని అన్ని రంగాలు విచ్ఛిన్నమై రాష్ట్రం అప్పుల ఊబిల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. సీఎం చంద్ర బాబు రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నడిపించేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో కార్యకర్తలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ కోరారు. సూపర్-6 పథకాలను ఇప్పటికే మూడు అమలు చేయగా ఆగుస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ఆచరణలోకి రానుంద న్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. తెదేపా పటిష్ఠతకు కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అన్న ఎన్టీఆర్ ను జ్ఞప్తికి తెచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడు బహిరంగ సభకు గుడివాడ నియోజకవర్గం నుంచి వేలాదిగా పాల్గొంటామన్నారు. సభా వేదికపై మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ లపై ఎమ్మెల్యే రాము విమర్శల వర్షం గుప్పించారు. ఎన్నికల అనంతరం నేను అమెరికా వెళ్ళిపోతానని పిచ్చి వాగుడులు వాగిన వ్యక్తి నేడు ఎక్కడకు పారిపోయి దాక్కున్నాడని ప్రశ్నించారు. విగ్రవీగుతు విధ్వంసం సృష్టించిన ప్రతి ఒక్కరికి చట్ట ప్రకారం గుణపాఠం తప్పదన్నారు.దేవుడు లాంటి చంద్రబాబు, యువ నేత లోకేష్ లపై సైకో మాదిరి మాట్లాడుతూ పేట్రేగి పోయిన వంశీ కి పట్టిన గతే గుడివాడ మాజీ ఎమ్మెల్యేకు కూడా పడుతుందని ఎమ్మెల్యే రాము జోష్యం చెప్పారు.గుడివాడ అభివృద్ధి, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సభ వేదికలో ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేదలకు కూడు, గూడు, నీడ అందించి ఒక చరిత్ర సృష్టించిన మహా నాయకుడు అన్నారు. ఎన్టీఆర్ మహిళలను, బడుగు, బలహీనవర్గాలను అన్నివిధాలా ముందుకు నడిపించారని, అదే బాటలో సీఎం చంద్రబాబునాయుడు నడుస్తూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .రాష్ట్రంలో ప్రజారంజక పాలన జరుగుతుందని, ఇది నిజమైన ప్రజా ప్రభుత్వమని, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సర్గీయ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఏటా తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించే గొప్ప పండగైన 'మహానాడు'ను విజయవంతం చేయాలని సభా వేదికపై సీనియర్ టిడిపి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవుతున్నామని నాయకులు పేర్కొన్నారు. సభా వేదికపై ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను పార్టీ నాయకత్వం ఆమోదించింది.మహానాడులో చిన్నారులు నిర్వహించిన కూచిపూడి, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు నూకాలమ్మ యాదవ్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, సాయన పుష్పవతి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్లగడ్డ రవి, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్,పార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్,జానీ షరీఫ్,అంగడాల శ్రీను,... గుడివాడ నియోజకవర్గ పరిధిలోని టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు, తెలుగు మహిళలు, తెలుగు యువత, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సెల్ నాయకులు, మండల, వార్డు కమిటీల పెద్దలు, టిడిపి అనుబంధ విభాగాలు నాయకులు... వేలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మొత్తం జనాభాలో 76 శాతం మందికి ఉష్ణోగ్రతల ముప్పు

**ఉరుముతున్న ఉష్ణోగ్రతలు**

**దేశంలో అధికం నుంచి అత్యధిక హీట్ రిస్క్ కేటగిరీలో 57 శాతం జిల్లాలు**

**'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్' అధ్యయనంలో వెల్లడి**



శిలాజ ఇంధనాల వాడకం నానాటికీ పెరిగిపోతుండడం, తద్వారా వాతావరణ మార్పులు సంభవిస్తుండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. భారత్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. దేశంలో 57 శాతం జిల్లాలు అధికం నుంచి అత్యధిక హీట్ రిస్క్ కేటగిరీలో ఉన్నట్లు ఢిల్లీకి చెందిన వాతావరణ సంస్థ కౌన్సిల్ ఆన్ ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్(సీఈఈడబ్ల్యూ) వెల్లడించింది. దేశంలోని మొత్తం జనాభాలో ఏకంగా 76 శాతం మంది ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్నట్లు తేల్చిచెప్పింది. ఈ మేరకు మంగళవారం ఒక నివేదిక విడుదల చేసింది. ఢిల్లీ, మహారాష్ట్ర, గోవా, కేరళ, గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ సహా పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో హీట్ రిస్క్ అత్యధికంగా ఉన్నట్లు తెలియజేసింది. గత పదేళ్లలో అత్యధిక వేడి కలిగిన పగటి దినాల కంటే అత్యధిక వేడి కలిగిన రాత్రి దినాల సంఖ్య వేగంగా పెరిగినట్లు వివరించింది. అధ్యయనంలో భాగంగా సీఈఈడబ్ల్యూ సంస్థ 734 జిల్లాలకు సంబంధించిన హీట్ రిస్క్ ఇండెక్స్(హెచ్ఆర్ఐ)ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం 1982 నుంచి 2022 వరకు.. 40 ఏళ్ల వాతావరణ గణాంకాలు, ఉపగ్రహ చిత్రాలు ఉపయోగించుకుంది. ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులు, జల వనరులు, భూవినియోగం, పచ్చదనం తదితర అంశాలను అధ్యయనం చేసింది. జనాభా, భవనాలు, ఆరోగ్య, సామాజిక-ఆర్థిక అంశాలు, పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు, వాతావరణంలో తేమ వంటి అంశాలను సైతం పరిగణనలోకి తీసుకుంది. 734 జిల్లాలకు గాను 417 జిల్లాలు హై నుంచి వెరీ హై రిస్క్ కేటగిరీల్లో ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. ఇందులో 151 జిల్లా హై రిస్క్, 266 జిల్లాలు వెరీ హై రిస్క్ విభాగంలో ఉన్నాయి. 201 జిల్లాలు సాధారణ, 166 జిల్లాలు తక్కువ లేదా అతి తక్కువ హీట్ రిస్క్ విభాగాల్లో నిలిచాయి. ఉష్ణోగ్రతలు సాధారణం లేదా తక్కువగా ఉన్నట్లయితే దాని అర్థం వేడి వల్ల ముప్పు లేనట్లు కాదని, సీఈఈడబ్ల్యూ స్పష్టంచేసింది. ఇతర జిల్లాల కంటే కొంత తక్కువగా ఉన్నట్లు మాత్రమే భావించాలని పేర్కొంది. దేశంలో అధిక ఉష్ణోగ్రత కలిగిన రోజులు పెరుగుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన రోజులు అంతకంటే ఎక్కువగా పెరుగుతుండడం గమనార్హం. అంటే మనుషులకు ముప్పు సైతం అదే స్థాయిలో పెరుగుతున్నట్లే లెక్క. ఉష్ణోగ్రతలు అత్యధికంగా మనుషులు తట్టుకోలేరు. అది ప్రమాదకరమే. శారీరకంగా, మానసికంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పల్లెలతో పోలిస్తే పట్టణాలు, నగరాల్లో అధిక ఉష్ణోగ్రత కలిగిన రాత్రి దినాలు అధికంగా నమోదవుతున్నాయి. అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్టే ఇందుకు కారణం. 10 లక్షలకుపైగా జనాభా ఉన్న జిల్లాలతోపాటు ముంబయి, బెంగళూరు, భోపాల్, జైపూర్, ఢిల్లీ, చెన్నై వంటి నగరాల్లో అధిక ఉష్ణోగ్రత కలిగిన రాత్రి దినాల సంఖ్య భారీగా పెరిగింది. చల్లగా ఉండే హిమాలయా ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన పగటి, రాత్రి రోజుల సంఖ్య పెరుగుతోంది. సున్నితంగా ఉండే పర్వత ప్రాంత భౌగోళిక స్థితిగతులను ఈ పరిణామం తీవ్రంగా ప్రభావితం చేయనుంది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన పగటి, రాత్రి రోజుల సంఖ్య 15 చొప్పున పెరిగింది. ఈ ప్రతి ఏటా వేసవిలో ఈ పెరుగుదల కనిపిస్తోంది. ఉత్తర భారతదేశంలో వేసవి తేమ గత పదేళ్లలో 30-40 శాతం నుంచి 40-50 శాతం పెరిగింది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా 2030 నాటికి 3.5 కోట్ల ఉద్యోగాలను కోల్పోతామని, జీడీపీలో 4.5 శాత తగ్గుదల నమోదవుతుందని సీఈఈడబ్ల్యూ అధ్యయనం అంచనా వేసింది. ఇండియాలో 2024లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా 45,000కుపైగా గుండెపోటు కేసులు నమోదయ్యాయి. 159 మరణాలు సంభవించాయి. ఇవన్నీ అధికారికంగా నమోదైన గణాంకాలే. నమోదు కానివి ఇంకెన్నో

# బొప్పాయి.. లాభమేనోయి..

**ఎకరాకు 30 టన్నుల దిగుబడి**

**టన్ను కాయలకు రూ.5 వేల రాబడి**

**సాగుకు రైతుల మొగ్గు**

దేవరపల్లి: పొగాకు, జీడిమామిడి పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో ప్రత్యామ్నాయంగా పండ్ల తోటల సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా బొప్పాయి సాగుతో లాభాలు సాధిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని 326 హెక్టార్లలో రైతులు బొప్పాయి సాగు చేస్తున్నారు. ముఖ్యంగా కడియం, అనపర్తి, దేవరపల్లి, నల్లజర్ల, గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు మండలాల్లో దీని సాగు అధికంగా ఉంది. తెగుళ్లను తట్టుకునే రకాల మొక్కలను మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి, తోటలు వేసి అధిక దిగుబడులు సాధిస్తున్నారు. బొప్పాయిలో అనేక రకాల వంగడాలున్నప్పటికీ ఎక్కువ మంది పింక్, కో-786, తైవాన్ రెడ్ లీడ్, స్వీట్ బరీ రకాలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. మొక్క వేసిన 9 నెలల్లో కాపు వస్తోంది. రెండు నుంచి నాలుగేళ్ల పాటు ఎకరాకు 30 నుంచి 40 టన్నుల చొప్పున దిగుబడి వస్తోంది. దిగుబడి బాగుంటే నాలుగేళ్ల వరకూ తోటలు ఉంటాయి. కొంత మంది రెండేళ్లకే తోటలను తొలగిస్తున్నారు. మొదటి రెండేళ్లు దిగుబడి, పండు నాణ్యత, సైజు బాగుంటాయి. ఒక్కో పండు 2 నుంచి 4 కిలోల బరువు ఉంటుంది. ఎకరాకు రూ.1.50 లక్షల ఆదాయం వస్తోందని, పెట్టుబడి రూ.60 వేల నుంచి రూ.70 వేలు అవుతోందని చెబుతున్నారు.

### ఆరోగ్య ప్రయోజనాలు

బొప్పాయి పండుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. చర్మం, కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గడానికి, గుండె సంబంధిత సమస్యల నివారణకు తోడ్పడుతుంది. బొప్పాయిలో సమృద్ధిగా లభించే విటమిన్-సి దంతాల చిగుళ్ల ఆరోగ్యానికి, రక్తవృద్ధికి, రోగ నిరోధక శక్తి పెంపుదలకు తోడ్పడుతుంది. విటమిన్-బి నోటిపూత, తెల్లమచ్చలు, పెదాల పగుళ్లు రాకుండా కాపాడుతుంది. కెరోటిన్, ఎ, బి, సి, ఇ విటమిన్లు, ఖనిజాలు, ఫ్లేవొనాయిడ్‌లు, ఫోలేట్‌లు, పాంథోనిక్ ఆమ్లాల వంటి పోషకాలు బొప్పాయి పండులో పుష్కలంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఇన్ని విధాల ఆరోగ్యం కలిగించేది కావడంతో బొప్పాయి పండును ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారు.



### దిగుబడి బాగుంది

నేను నాలుగెకరాల్లో బొప్పాయి పంట వేశాను. రెండు కోతలు జరిగాయి. ఎకరాకు 20 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను కాయలకు రూ.10 వేలు లభించాయి. ప్రస్తుతం టన్ను కాయలు రూ.5 వేలు పలుకుతున్నాయి. రావులపాలెం, అమలాపురం ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి కాయలు కొనుగోలు చేసి, కోల్‌కతా, భువనేశ్వర్ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ధర బాగుంటే మంచి ఆదాయం వస్తుంది. జూలైలో తోట వేయగా, ఫిబ్రవరిలో కాపునకు వచ్చింది. మహారాష్ట్ర నుంచి మొక్క రూ.23 చొప్పున కొనుగోలు చేసి తెచ్చాను. ఎకరాకు 700 మొక్కలు పడతాయి. కాయ సైజు, నాణ్యత బాగున్నాయి.

### కొవ్వూరు డివిజన్‌లో అధికం

బొప్పాయి సాగు కొవ్వూరు డివిజన్‌లో ఎక్కువ విస్తీర్ణంలో ఉంది. రాజమహేంద్రవరం డివిజన్‌లోని కడియం, అనపర్తి ప్రాంతాల్లో అక్కడక్కడ తోటలు వేశారు. వాతావరణం అనుకూలించి, తెగుళ్లు లేకుండా ఉంటే రైతులకు ఇది లాభదాయకమైన పంట. రైతులు ఇప్పుడిప్పుడే బొప్పాయి సాగు వైపు మొగ్గ చూపుతున్నారు.

### కోల్‌కతా, ఒడిశాకు ఎగుమతి

వేసవి అనంతరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు బొప్పాయి తోటలు వేస్తారు. నల్ల నేలలు, ఇసుక, రాతి నేలలు దీని సాగుకు అనుకూలంగా ఉంటాయి. రాతి నేలలు, కొండ ప్రాంతాల్లో ఈ పంట పండదు. ఏటా మార్చి నుంచి జూన్ వరకూ దిగుబడి వస్తుంది. ఈ ప్రాంతంలో పండించిన బొప్పాయి కాయలు, పండ్లను ఒడిశా, భువనేశ్వర్, కోల్‌కతా వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒడిశాలోని పలు ప్రాంతాల్లో బొప్పాయి కాయలు కూరగా వండుకొని తింటూంటారు. దీంతో, ఆ ప్రాంతాలకు పచ్చి కాయలు కూడా ఎగుమతి చేస్తున్నారు. వేసవిలో పండ్లకు ఎక్కువ గిరాకీ ఉంటుంది. స్థానికంగా ఉన్న పండ్ల వ్యాపారులు తోటల్లోకి వచ్చి పండు కాయలు కొనుగోలు చేస్తారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో కిలో రూ.10 పలికింది. ప్రస్తుతం రూ.5 పలుకుతోంది.

# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్



సంజూ శాంసన్ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున 4000 పరుగుల మార్కును తాకిన తొలి ప్లేయర్‌గా రికార్డుల్లోకెక్కాడు. 2013లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన సంజూ ఈ ఫ్రాంచైజీ తరఫున 148 మ్యాచ్‌లు ఆడి 141.24 స్ట్రయిక్‌రేట్‌తో 4027 పరుగులు చేశాడు. సంజూ తర్వాత జోస్ బట్లర్ (3055), అజింక్య రహానే (2810), షేన్ వాట్సన్ (2372) రాజస్థాన్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లుగా ఉన్నారు. ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న (మే 20) సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో 31 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 41 పరుగులు చేసిన సంజూ ఈ ఘనత సాధించాడు. మధ్యలో రెండు సీజన్లు (2016, 2017) మినహాయించి ఐపీఎల్ కెరీర్ మొత్తం రాజస్థాన్‌కే ఆడిన సంజూ ఇప్పటివరకు 176 మ్యాచ్‌లు ఆడి 139.05 స్ట్రయిక్‌రేట్‌తో 4704 పరుగులు చేశాడు. ఇందులో 26 హాఫ్ సెంచరీలు, 3 సెంచరీలు ఉన్నాయి. 2016, 2017 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్‌పై వేటు పడటంతో ఆ రెండు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన సంజూ, ఆ ఫ్రాంచైజీ తరఫున 28 మ్యాచ్‌లు ఆడి ఓ శతకం సాయంతో 677 పరుగులు చేశాడు. 2021 సీజన్‌లో రాజస్థాన్ కెప్టెన్‌గా నియమితుడైన సంజూ ఐదు సీజన్లలో ఆ జట్టుకు సారధిగా వ్యవహరించాడు. ఈ సీజన్‌లో సంజూ గాయం కారణంగా చాలా మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో అతని స్థానంలో రియాన్ పరాగ్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించాడు. మొత్తంగా ఈ సీజన్‌లో రాజస్థాన్ పేలవ ప్రదర్శన కనబర్చి లీగ్ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ జట్టు కేవలం నాలుగే విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది. నిన్న సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ ఊరట పొందే విజయం సాధించి సీజన్‌ను ముగించింది. నిన్నటి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబే (39) ఓ మోస్తరు స్కోర్లు చేసి సీఎస్‌కేకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. రాయల్స్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్, యుద్ధ్‌వీర్ సింగ్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. తుషార్ దేశ్‌పాండే, హసరంగ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం నామమాత్రపు లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్..యశస్వి జైస్వాల్ (36), వైభవ్ సూర్యవంశీ (57), సంజూ శాంసన్ (41), ధృవ్ జురెల్ (31 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో 17.1 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.




# అతడెలా ఖరీదైన ఆటగాడు?.. వారికి డబ్బు ఎలా చెల్లిస్తారో తెలుసా?



ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్ దశలో పలు ఫ్రాంచైజీలలోకి కొత్త ఆటగాళ్లు చేరారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో లీగ్ వారం పాటు వాయిదా పడటంతో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాకు చెందిన కొందరు ఆటగాళ్లు అందుబాటులో లేకుండా పోయారు. మరికొంత మంది గాయాలు, ఫిట్‌నెస్ లేమి కారణంగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు కొత్త ప్లేయర్లతో వీరి స్థానాలను భర్తీ చేశాయి. ఇందులో భాగంగా ఐదుసార్లు ఐపీఎల్ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ కొత్తగా ముగ్గురు విదేశీ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఈ నెల 26 తర్వాత జాతీయ జట్టుకు అందుబాటులో ఉండేందుకు ముగ్గురు విదేశీ ఆటగాళ్లు ముంబై జట్టును వీడుతుండటంతో... ఫ్రాంఛైజీ వారి స్థానాలను మరో ముగ్గురు విదేశీ ఆటగాళ్లతో భర్తీ చేసుకుంది. ఇంగ్లండ్ ప్లేయర్లు జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్‌తో పాటు శ్రీలంక ఆటగాడు చరిత అసలంకలను జట్టులోకి తీసుకుంది.

### రూ.5.25 కోట్లు

బెయిర్ స్టోతో రూ. రూ.5.25 కోట్లకు, గ్లీసన్‌తో రూ. కోటికి, అసలంకతో రూ. 75 లక్షలతో ఒప్పందం కుదుర్చుకుంది. మిగిలిన రెండు- మూడు మ్యాచ్‌ల కోసమే ముంబై వీరికి పెద్ద మొత్తంలో చెల్లిస్తోందని.. తద్వారా ముంబైతో పాటు కొత్త ఆటగాళ్లతో ఒప్పందాలు కుదుర్చుకున్న ఫ్రాంఛైజీలపై అదనపు భారం పడుతోందనే వార్తలు వస్తున్నాయి. ఈ పరిణామాలపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. "కేవలం ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల కోసం ముంబై జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్, చరిత్ అసలంకలను తీసుకుంది.. ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి ముస్తాఫిజుర్ రహ్మమాన్ కూడా వచ్చాడు.. ఇక ఆర్సీబీ లుంగి ఎంగిడి స్థానంలో బ్లెస్సింగ్ ముజర్‌బానీని తీసుకుంది.

### ఆడిన మ్యాచ్‌లను బట్టి

మరి వీళ్లకు ఎంత డబ్బు చెల్లిస్తారని మీరు అనుకుంటున్నారు? చాలా మంది సోషల్ మీడియాలో ఓ నకిలీ వార్తను ప్రచారం చేస్తున్నారు. ఐపీఎల్‌లో బెయిర్‌స్టో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడని చెబుతున్నారు. కేవలం మూడు మ్యాచ్‌లకే రూ. 5.25 కోట్లు పొందుతున్నాడని అంటున్నారు. ఈ క్రమంలో రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు) పేరును కూడా ప్రస్తావిస్తున్నారు. మీరన్నట్లు ఫ్రాంఛైజీలు వారితో ఆ ధరకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. కానీ ప్రొ-రెటా ఆధారంగా మాత్రమే వారికి డబ్బు చెల్లిస్తారు. అంటే.. అందుబాటులో ఉ న్న, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా మాత్రమే ఫీజు ముట్టజెప్పుతారు" అని ఆకాశ్ చోప్రా స్పష్టం చేశాడు.

### ఢిల్లీతో అమీతుమీ

కాగా ప్లే ఆఫ్స్ బెర్తు దక్కించుకునేందుకు తహతహలాడుతున్న ముంబై జట్టు... పాయింట్ల పట్టికలో తుది నాలుగు స్థానాల్లో నిలిస్తేనే ఈ ముగ్గురు ఆటగాళ్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం మ్యాచ్ ఆడనున్న ముంబై.. ఈ నెల 26న పంజాబ్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాతే ఈ ముగ్గురు జట్టుతో కలవనున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన రికెల్టన్, కార్బిన్ బాష్...

ఇంగ్లండ్ ప్లేయర్ విల్ జాక్స్ ఈనెల 26 తర్వాత ముంబై జట్టును వీడనున్నారు. 'జాక్ స్థానాన్ని ఇంగ్లండ్ వికెట్ కీపర్ బెయిర్‌స్టో భర్తీ చేస్తాడు. అతడిని రూ. 5 కోట్ల 25 లక్షలకు ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసుకుంది. కాగా రికెల్టన్ స్థానంలో జట్టులోకి తీసుకున్న ఇంగ్లండ్ పేసర్ రిచర్డ్ గ్లీసన్‌కు 1 కోటి రూపా యాలు... శ్రీలంక బ్యాటర్ అసలంకను రూ. 75 లక్షలు అందజేస్తారు' అని ఐపీఎల్ పాలక మండలి ఒక ప్రకటనలో తెలిపింది.

# ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లకు కొత్త వేదికలు ప్రకటించిన బీసీసీఐ..!



: ఐపీఎల్ 2025 సీజన్ చివరి దశకు సంబంధించి బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. మొదట ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లు హైదరాబాద్, కోల్‌కతాలో నిర్వహించాలని నిర్ణయించినా.. టోర్నమెంట్‌లో వారం రోజుల విరామం తర్వాత వేదికలను మార్చింది. తాజా ప్రకటన ప్రకారం ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ముల్లాన్‌పూర్ (న్యూ చండీగఢ్), అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు. బీసీసీఐ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. 70 ఉత్కంఠ భరితమైన లీగ్ మ్యాచ్‌ల అనంతరం టాప్-2 జట్ల మధ్య మే 29, గురువారం నాడు న్యూ పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, ముల్లాన్‌పూర్‌లో క్వాలిఫయర్ 1 జరగనుంది. అదే వేదికపై మే 30, శుక్రవారం నాడు ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరుగుతుంది. ఇక అంతకంటే ఎక్కువ ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు అహ్మదా బాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. క్వాలిఫయర్ 2 (క్వాలిఫయర్ 1 ఓడిపోయిన జట్టు, ఎలిమినేటర్ గెలిచిన జట్టు) మ్యాచ్ జూన్ 1న ఆదివారం జరగనుంది. కాగా జూన్ 3, మంగళవారం నాడు ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇది ఐపీఎల్ 18వ సీజన్ విజేతను తేల్చనున్నది. వేదికల మార్పుకు కారణం కూడా బీసీసీఐ స్పష్టం చేసింది. వాతావరణ పరిస్థితులు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ప్లేఆఫ్స్ కోసం కొత్త వేదికలను ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించినట్లు బీసీసీఐ తెలిపింది. ఇక మరొక మ్యాచ్ వేదిక కూడా మారిన సంగతి బీసీసీఐ వెల్లడించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మే 23న జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ నెం.65ను బెంగళూరులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంకి మార్చారు. అలాగే మే 20 నుండి మిగిలిన లీగ్ దశ మ్యాచ్‌లకు కూడా ఆట నియమాల్లో అదనంగా ఒక గంట సమయం కల్పిస్తున్నట్లు బీసీసీఐ తెలియజేసింది. ఈ మార్పులతో ఐపీఎల్ 2025 చివరి దశ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# ఢిల్లీ, ముంబై మ్యాచ్ వేదికలో మార్పు.. బీసీసీఐకి లేఖ రాసిన పార్థ్ జిందాల్..?





: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్ వేదికను మార్చాలని కోరుతూ ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ భారత క్రికెట్ నియంత్రణ మండలి కి అధికారికంగా లేఖ రాసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పార్థ్ జిందాల్ ఈ అభ్యర్థన చేయడానికి ప్రధాన కారణం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం పిచ్, మైదాన పరిస్థితులపై నెలకొన్న ఆందోళనే అని తెలుస్తోంది. మే 2025 చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా, ఆ సమయానికి ఢిల్లీలో విపరీతమైన ఎండలు, పొడి వాతావరణం కారణంగా పిచ్ అనూహ్యంగా ప్రవర్తించే అవకాశం ఉందని, ఇది ఆట నాణ్యతను దెబ్బతీయడమే కాకుండా, ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం.ముఖ్యంగా, ఇటీవల అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన కొన్ని మ్యాచ్‌లలో పిచ్‌పై బంతి తక్కువ ఎత్తులో రావడం, కొన్నిసార్లు అనూహ్యంగా బౌన్స్ అవ్వడం వంటి సమస్యలు కనిపించాయి. ఇది హోమ్ టీమ్ అయిన ఢిల్లీ క్యాపిటల్స్‌కే ప్రతికూలంగా మారుతోందని, తమ జట్టు బలాబలాలకు అనుకూలమైన పిచ్ లభించడం లేదని యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ వంటి బలమైన జట్టుతో తలపడేటప్పుడు, పిచ్ కండిషన్స్ ఆట ఫలితాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, కాబట్టి నిష్పక్షపాతమైన, నాణ్యమైన పిచ్‌పై ఆడాలని వారు కోరుకుంటున్నారు. అంతేకాకుండా, ఢిల్లీలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం ఆటగాళ్ల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై కూడా ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా మధ్యాహ్నం లేదా సాయంత్రం వేళల్లో మ్యాచ్ నిర్వహిస్తే డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తవచ్చని కూడా లేఖలో ప్రస్తావించినట్లు సమాచారం. పార్థ్ జిందాల్ లేఖపై బీసీసీఐ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఐపీఎల్ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో షెడ్యూల్ ఖరారైన తర్వాత మ్యాచ్ వేదికలను మార్చడం చాలా అరుదు. అయితే, పరిస్థితుల తీవ్రతను, జట్టు ఆందోళనను పరిగణనలోకి తీసుకుని బీసీసీఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ విషయంలో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కూడా కీలక పాత్ర పోషించనుంది.

ఈ పరిణామం ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ సమీపిస్తున్న తరుణంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్ ఇరు జట్లకు కీలకం కానున్న నేపథ్యంలో, మ్యాచ్ వేదిక ఎక్కడ ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఒక్క సీజన్లో ఇన్ని రికార్డులా.. విధ్వంసానికి మొగుడిలా ఉన్నావే..



బీహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ లో సంచలనాలు సృష్టిస్తున్నాడు. గతవేలంలో రాజస్థాన్ ఈ పద్నాలుగేళ్ల పిల్లాడిని కోటి రూపాయలకు దక్కించుకుంది. తొలి మ్యాచ్‌తోనే వైభవ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఎదుర్కొన్న మొదటి బంతిని సిక్సర్ కొట్టి తన సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు.

ఈ మ్యాచ్‌లో వైభవ్ 34 పరుగులతో సత్తా చాటాడు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ గుజరాత్ టైటాన్స్‌పై నెలకొల్పాడు. 38 బంతుల్లో 101 పరుగులతో ఊచకోత కోశాడు. తరువాతి రెండు మ్యాచ్‌లలో డకౌట్ అయ్యాడు. తాజాగా చెన్నైపై హాఫ్ సెంచరీ చేసి మరోసారి ట్రెండింగ్ లోకి వచ్చాడు.

వైభవ్ ఈ సీజన్లో ఆడిన 7 మ్యాచ్‌ల్లో 252 పరుగులు చేసి పలు రికార్డులు బద్దలు కొట్టాడు. గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లోనే సెంచరీ చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

2010లో 37 బంతుల్లో సెంచరీతో అగ్రస్థానంలో ఉన్న యూసుఫ్ పఠాన్‌ను వైభవ్ అధిగమించాడు. ఇంకా 20 ఏళ్ల వయసులోపు అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

ఈ సీజన్లో అతను మొత్తం 24 సిక్సర్లు కొట్టాడు. అత్యధిక స్ట్రైక్ రేట్ కూడా వైభవ్ పేరిటే ఉంది. 206 స్ట్రైక్ రేట్ తో బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఐపీఎల్ అరంగేట్రంలో తొలి బంతికే సిక్స్ కొట్టాడు. ఇదొక మైలురాయి అనే చెప్పొచ్చు. ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో అతను 9 సిక్సర్లు కొట్టిన ఇషాన్ కిషన్ రికార్డును బద్దలు కొట్టాడు.

టీ20 ఇన్నింగ్స్‌లో కేవలం బౌండరీల ద్వారా 40 పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ నిలిచాడు. ఇలా ఒక్కసీజన్లోనే అసాధారణ రికార్డుల్ని తన ఖాతాలో వేసుకుని టీమిండియా భవిష్యత్తు ఆశాకిరణంగా మారాడు. ఈ రికార్డులను బద్దలు కొట్టాలంటే మరో వైభవ్ దిగిరావాల్సిందేనని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారిన 14ఏళ్ల బుడతడు.. వేలతో మొదలై మిలియన్లకు చేరాడుగా



: ఐపీఎల్ 2025 సీజన్‌లో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ మైదానంలో పరుగుల వరద పారించడమే కాదు, సోషల్ మీడియాలోనూ రికార్డుల మోత మోగిస్తున్నాడు. ఈ కుర్రాడి అద్భుత ప్రతిభకు అభిమానులు ఫిదా అవుతుండటంతో, అతని ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. కేవలం ఈ ఐపీఎల్ సీజన్‌లోనే లక్షల్లో ఫాలోవర్లను సంపాదించుకుని, సోషల్ మీడియా స్టార్‌గానూ వెలుగొందుతున్నాడు.

సాధారణ కుర్రాడి నుంచి స్టార్‌డమ్‌కు..

రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. అతి పిన్న వయసులోనే లీగ్‌లోకి అడుగుపెట్టి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ బీహార్ కుర్రాడికి ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభానికి ముందు లేదా అతని సంచలన ఇన్నింగ్స్‌లకు ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 20,000 నుంచి 30,000 మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారని అంచనా.

సెంచరీతో మొదలైన సునామీ..

ఎప్పుడైతే గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 38 బంతుల్లోనే 101 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలోనే అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడో.. అప్పటి నుంచి వైభవ్ దశ తిరిగిపోయింది. ఆ ఒక్క ఇన్నింగ్స్ తర్వాత, అతని ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అమాంతం లక్ష దాటింది. కేవలం ఒకట్రెండు రోజుల్లోనే దాదాపు 70,000 నుంచి 80,000 మంది కొత్త ఫాలోవర్లు వచ్చి చేరడం విశేషం. అతని పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోయింది.

ప్రతి ప్రదర్శనతో పెరుగుతున్న ఆదరణ..

ఆ తర్వాత కూడా వైభవ్ తన అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. కీలకమైన మ్యాచ్‌లలో అర్ధ సెంచరీలు సాధించడం, ముఖ్యంగా మే 20న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్న దృశ్యం వైరల్ అవ్వడం కూడా అతని ఫాలోవర్ల సంఖ్య మరింత పెరిగేందుకు దోహదపడింది. అతని వినయం, ప్రతిభ యువతను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

లక్షల్లో పెరిగిన ఫాలోవర్లు - ఎంతంటే?

మే 21, 2025 నాటికి వైభవ్ సూర్యవంశీ ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య 20 లక్షలు (20,99,958) దాటిందని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. సీజన్ ఆరంభానికి ముందు సుమారు 20,000 ఫాలోవర్లతో పోలిస్తే, ఈ ఐపీఎల్ సీజన్‌లోనే దాదాపు 10 లక్షా 80 వేలకు పైగా కొత్త ఫాలోవర్లను వైభవ్ సంపాదించుకున్నాడు. ఇది అతనిపై అభిమానులకు ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.యువ వయసులోనే అద్భుతమైన ఆటతీరు, వినయంతో పాటు సోషల్ మీడియాలోనూ తనదైన ముద్ర వేస్తున్న వైభవ్ సూర్యవంశీ, భవిష్యత్తులో భారత క్రికెట్‌కు గొప్ప ఆస్తిగా మారతాడని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో అతని ఫాలోవర్ల సంఖ్య మరింత పెరగడం ఖాయం.మొత్తంగా, ఐపీఎల్ 2025 వైభవ్ సూర్యవంశీకి క్రికెటర్‌గానే కాకుండా, సోషల్ మీడియా స్టార్‌గా కూడా అద్భుతమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. అతని ఫాలోవర్ల సంఖ్యలో ఈ భారీ పెరుగుదల, యువ ప్రతిభను భారతీయ అభిమానులు ఎంతగా ఆదరిస్తారో చెప్పడానికి నిదర్శనం.

నేటి శుభోదయ

గురువారం - 22 - మే - 2025

# సినిమా చిత్రం

## ప్రీ ప్రొడక్షన్ ఫుల్ స్వింగ్‌లో బన్నీ- అట్లీ ప్రాజెక్ట్



'పుష్ప 2'తో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐకాన్ స్టార్ ఈ మూవీతో తన కెరీర్‌లోనే నెవర్ బిఫోర్ ఫీట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన 'పుష్ప2' వివాదాల కారణంగా, కంటెట్ వైజ్‌గా కూడా టాక్ ఆఫ్ ది ఇండియాగా నిలిచి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత అల్లు అర్జున్ క్రేజీ తమిళ్ డైరెక్టర్ అట్లీతో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించడంతో ఇది ప్రస్తుతం ఇండియా వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారింది. అట్లీ డైరెక్ట్ చేస్తున్న తొలి తెలుగు సినిమా ఇదే.

అంతే కాకుండా భారీ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ తెలుగులో నిర్మిస్తున్న తొలి మూవీ ఇదే కావడం విశేషం. పాన్ వరల్డ్‌కు మించి ఈ మూవీని హాలీవుడ్ సూపర్ హీరో సినిమాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో నెవర్ బిఫోర్ అనే విధంగా అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురాబోతున్నారు. ఇప్పటికే పలు హాలీవుడ్ వీఎఫ్ ఎక్స్ స్టూడియోలతో చర్చలు జరిపిన టీమ్ ఈ మూవీ కోసం భారీగానే ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్,హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై విడుదల చేసిన వీడియో ఇప్పటికే వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. హాలీవుడ్ సూపర్ హీరో సినిమాల తరహాలో బన్నీ క్యారెక్టర్ సరికొత్త పంథాలో సాగనుందని ఇప్పటికే దర్శకుడు అట్లీ హింట్ ఇవ్వడం తెలిసిందే. వేరు వేరు ప్రపంచాల నేపథ్యంలో సరికొత్తగా సాగనున్న ఈ మూవీలో బన్నీ మూడు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ ఎప్పుడు మొదలవుతుంది? ఎలా ఉండబోతోందనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వర్క్ స్పీడందుకుంది. ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో సాగుతోంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు అట్లీ బుధవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావడం ఆసక్తికరంగా మారింది.

బన్నీని కలిసి ప్రీ ప్రొడక్షన్ కు సంబంధించిన చర్చల్లో పాల్గొనబోతున్నారు. ఎందుకంటే జూన్ నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి.`A22xA6` అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీని హాలీవుడ్ సంకేతికతను ఉపయోగిస్తూనే భారతీయ విలువతో భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరపైకి తీసుకురానున్నారట. అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా ఈ మూవీని నిలపబోతున్నారట.

వీఎఫ్ ఎక్స్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఉండనున్న ఈ మూవీకి సంబంధించిన కీలక నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని చిత్ర బృందం త్వరలోనే ప్రకటించనుంది.

## వీరమల్లు 'అసుర హననం'.. బజ్ రగిలింది!




'హరిహర వీరమల్లు' సినిమా మెల్లమెల్లగా మళ్ళీ భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. వరుసగా వాయిదాలు పడుతూ వస్తోన్న ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ టార్గెట్ ను సెట్ చేసుకొని ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరా ఫతేహి వంటి స్టార్ కాస్ట్‌తో రూపొందుతోంది. ఈ సినిమా జూన్ 12 విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, సినిమా యొక్క ప్రమోషన్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. సినిమా నుంచి మూడవ సింగిల్ 'అసుర హననం' ఈరోజు విడుదలైంది. ఈ పాట లిరిక్స్, ఎంఎం కీరవాణి కంపోజింగ్ కు పర్ఫెక్ట్ సింక్ అయ్యింది. పాటలో పవన్ కళ్యాణ్ యొక్క పవర్‌ఫుల్ ప్రెజెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు అభిమానులను ఫిదా చేశాయి. 'అసుర హననం' పాట లిరిక్స్ గోసాల రాంబాబు అందించారు. అలాగే కాలభైరవ, సాయి, చరణ్ భాస్కరుని, లోకేశ్వర్, హైమత్ కలిసి ఆలపించారు. హరిహర వీరమల్లు సినిమా యొక్క కాన్సెప్ట్, స్టోరీ డీటైల్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమా వీరమల్లు అనే వారియర్ యొక్క జీవిత కథను చూపిస్తుంది. ఈ సినిమా లోపల ధర్మ యుద్ధం కోసం పోరాడుతూ, ఒక లెగసీని సృష్టిస్తూ వీరమల్లు యొక్క ప్రయాణాన్ని చూపిస్తుంది. 16వ శతాబ్దంలోని మొఘల్ సామ్రాజ్యాన్ని కూడా సినిమాలో బ్యాక్ డ్రాప్ స్టోరీగా ప్రజెంట్ చేయనున్నారు. మొదట క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా, చివరికి జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఫినిష్ అయ్యింది. ఈ మార్పు సినిమాకు ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లోనే హై వోల్టేజ్ సన్నివేశాలు సెకండ్ పార్ట్‌పై అంచనాలు పెంచేలా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఇక కీరవాణి సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిల్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూడు సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక మరో సాంగ్ ని కూడా త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నట్లు చెబుతున్నారు. ఏదేమైనా హరిహర వీరమల్లు రిలీజ్ సమయానికి మంచి హైప్ క్రియేట్ చేసుకునేలా వెళుతోంది.

## 'వార్ 2' - బిజినెస్ సీన్ మారిపోయిందా?





తారక్ పుట్టినరోజు సందర్భంగా నిన్న 'వార్ 2' సినిమా ఫస్ట్ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో యాక్షన్ డోస్ గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ ప్రెజెన్స్, కియరా యొక్క గ్లామరస్ లుక్ హైలెట్ అయ్యాయి. అయితే, రెగ్యులర్ ఫార్మాట్ లోనే సినిమా ఉండబోతోందనే కామెంట్స్ కూడా వస్తున్నాయి. సౌత్ సైడ్ మాత్రం ఎన్టీఆర్ బాలీవుడ్ సినిమా అనే ఆసక్తి తప్ప కంటెంట్ పరంగా పెద్దగా పాజిటివ్ హైప్ రాలేదని తెలుస్తోంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాకు ఎంతో కొంత ఆసక్తి చూపుతున్నప్పటికీ, కంటెంట్ పరంగా దాని ప్రభావం ఎంత వరకు ఉంటుందో అనే డౌట్ వ్యక్తమవుతోంది.

ఈ కామెంట్స్ సినిమాకు మరింత సవాల్‌గా మారుతున్నాయి. సినిమాకు సంబంధించిన పోస్టర్ కూడా విడుదలవ్వక ముందు ఎంతో కొంత అంచనాలు కనిపించాయి. దీంతో సౌత్ లో సినిమాకు డిమాండ్ పెరిగేలా కనిపించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు భారీ బజ్ నెలకొంది. రైట్స్ పరంగా రూ. 100 కోట్ల వరకు కోట్ చేయబడ్డాయి, అలాగే రూ. 80 కోట్ల నుంచి 90 కోట్ల వరకు నెగోషియేట్ చేయబడ్డాయి. ఈ డిమాండ్ సినిమాకు మరింత హైప్‌ను రగిలించింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉన్నట్లు అనిపించింది. నిర్మాతలు 75 కోట్ల ఆఫర్స్ ను కూడా ఇదివరకు రిజెక్ట్ చేశారు. అయితే టీజర్ రిలీజ్ అయ్యాక సీన్ మారింది. ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ వెల్లడించిన ప్రకారం, ఒక టాప్ డిస్ట్రిబ్యూటర్ ఈ రేస్ నుంచి వెనక్కి తగ్గాడని తెలుస్తోంది. దీంతో నిర్మాతలు టెన్షన్ లో పడ్డారు. బాలీవుడ్‌లో ఈ సినిమా బాగా పెర్ఫార్మ్ చేయాలని భావిస్తున్నప్పటికీ, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో చాలా మంది ఈ సినిమాకు తెలుగు మార్కెట్‌లో విజయం కోసం అవసరమైన రీజియనల్ అప్పీల్ లేదని భావిస్తున్నారు. ఈ విధమైన నిరాశ భావన పెరుగుతున్న కారణంగా, సాధ్యమైన కొనుగోలుదారులు జాగ్రత్తగా వెనక్కి తగ్గుతున్నారు. ఈ మార్పు సినిమాకు మరింత సవాల్‌గా మారుతోంది. మొత్తంగా, 'వార్ 2' టీజర్ రిలీజ్ తర్వాత తెలుగు రైట్స్ విషయంలో టెన్షన్ నెలకొంది. ఈ సినిమా బాలీవుడ్‌లో టాక్ బాగుంటే భారీ విజయాన్ని సాధించే అవకాశం ఉంది, కానీ తెలుగు మార్కెట్‌లో దాని ప్రభావం ఎంత వరకు ఉంటుందో చూడాలి.

## కేన్స్ 2025: 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ





**వేకువ ఝాము మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హోమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హోమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది.**

**నీరజ్ ఘయ్యాన్ దర్శకత్వం వహించిన హోమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమ వ్వడం విశేషం.**

## కన్నప్ప గ్లింప్స్.. మరో పవర్ఫుల్ క్యారెక్టర్ వచ్చేసింది




పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సాలీడ్ స్టార్ క్యాస్ట్ తో రూపొందుతున్న సినిమా కన్నప్ప. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ పాజిటివ్ వైబ్ క్రియేట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా మరో ప్రముఖ నటుడికి సంబంధించిన స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చేశారు. మలయాళ మెగాస్టార్ మోహన్‌లాల్ పుట్టినరోజును పురస్కరించుకుని, విష్ణు మంచు అంబిషస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ఆయన పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. జూన్ 27న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ పాన్ ఇండియా సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ స్పెషల్ గ్లింప్స్ వాటిని మరింత పెంచేలా చేశాయి. గ్లింప్స్ చూస్తేనే సినిమా స్థాయికి అర్థమవుతుంది. మోహన్‌లాల్ ఈ చిత్రంలో కిరాత అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. గడ్డంతో కూడిన వయస్సు మించిన యోధుడిగా కనిపించిన ఆయనకు వేషధారణలోనూ, మేకోవర్‌లోనూ భారీ మార్పు కనిపించింది. కేవలం 30 సెకన్లలోని ఈ వీడియోలో ఆయన కళ్ల అభినయంతో, స్క్రీన్ ఫుల్‌గా నిండిపోయింది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఈ విజువల్‌ను మరింత పవర్ఫుల్ గా హైలెట్ అయ్యింది. అలాగే టీజర్ లో విష్ణు క్యారెక్టర్ కు సంబంధించిన షాట్స్ కూడా హైలెట్ అయ్యాయి. విష్ణు మంచు ఈ సినిమాపై భారీ స్థాయిలో అంచనాలు పెట్టుకున్నట్లు అర్థమవుతుంది. మోహన్‌లాల్ వంటి లెజెండరీ యాక్టర్‌ను యథాతథంగా చూపించటమేకాకుండా, ఆయన కెరీర్‌లో మరో పవర్‌ఫుల్ రోల్‌గా నిలిచేలా ప్రెజెంట్ చేయడంలో టీం విజయం సాధించింది. గ్లింప్స్ చివర్లో వచ్చే సీన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వీడియో విడుదలైన తరువాతే అభిమానుల నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ సోషల్ మీడియాలో కనిపిస్తోంది. యూట్యూబ్‌లో కేవలం కొన్ని గంటల్లోనే అద్భుతమైన రెస్పాన్స్ తో, ఈ వీడియో విపరీతమైన పాపులారిటీ సాధించింది. ఇతర పాత్రలకు సంబంధించి ఇప్పటికే ఆసక్తికర స్పందన లభించింది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి తారాగణం ఉండటంతో, ఈ సినిమా మరో హై లెవెల్ ఫిల్మ్ అవుతుందనే బజ్ మొదలైంది. మ్యూజిక్, విజువల్స్, యాక్షన్ సన్నివేశాల గురించి టీం వేరే లెవెల్ ఫీల్ ఇచ్చేలా ప్లాన్ చేసింది. ఇదంతా చూస్తుంటే జూన్ 27న తెలుగు తెరపై ఒక బిగ్ బాక్సాఫీస్ తరహా విజయం నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ గ్లింప్స్‌తో 'కన్నప్ప' ప్రమోషన్ మరో మెట్టు ఎక్కింది.

మోహన్‌లాల్ పాత్ర కిరాతగా ముద్ర వేసింది. మరి ఈ వారియర్ పాత్ర సినిమాకు ఎంత పవర్ జోడిస్తుందో రిలీజ్ అనంతరం తేలనుంది. ది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి తారాగణం ఉండటంతో, ఈ సినిమా మరో హై లెవెల్ ఫిల్మ్ అవుతుందనే బజ్ మొదలైంది. మ్యూజిక్, విజువల్స్, యాక్షన్ సన్నివేశాల గురించి టీం వేరే లెవెల్ ఫీల్ ఇచ్చేలా ప్లాన్ చేసింది. ఇదంతా చూస్తుంటే జూన్ 27న తెలుగు తెరపై ఒక బిగ్ బాక్సాఫీస్ తరహా విజయం నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ గ్లింప్స్‌తో 'కన్నప్ప' ప్రమోషన్ మరో మెట్టు ఎక్కింది. మోహన్‌లాల్ పాత్ర కిరాతగా ముద్ర వేసింది. మరి ఈ వారియర్ పాత్ర సినిమాకు ఎంత పవర్ జోడిస్తుందో రిలీజ్ అనంతరం తేలనుంది.

## తన పోస్టుతో అందరినీ ఆకర్షించిన నాని



రీసెంట్ గా హిట్3తో రూ.100 కోట్ల మార్కు ను అందుకున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని తనవైపు మరల్చుకున్నాడు. అయితే ఈసారి నాని అందరినీ ఆకర్షించింది తన నటనతోనో, సినిమాతోనో కాదు. తాను సోషల్ మీడియాలో చేసిన పోస్టుతో. గతాన్ని గుర్తు చేసుకుంటూ నాని ఓ స్వీట్ ఫోటోను ఇప్పుడు తన ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నాడు. తన అక్క గంటా దీప్తి బర్త్ డే సందర్భంగా నాని తమ చిన్ననాటి ఫోటోను షేర్ చేయగా, ఆ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. దీప్తి కేవలం నానికి అక్కగా మాత్రమే కాకుండా తన సక్సెస్ లో కూడా ఎంతో కీలక పాత్ర పోషించింది. నిర్మాతగా నాని ఎన్నో ప్రశంసలు పొందిన కోర్టు సినిమాకు దీప్తి సహ నిర్మాతగా వ్యవహరించడంతో పాటూ ఆ సినిమాకు దీప్తి ఎంతగానో కష్టపడిందని నానినే వెల్లడించిన విషయం తెలిసిందే. హిట్ ఫ్రాంచైజ్ సక్సెస్ అవడంలో కూడా దీప్తి పాత్ర చాలానే ఉందని నాని చెప్పాడు. నాని సోదరి దీప్తి కో ప్రొడ్యూసర్ గానే కాకుండా గతంలో మీట్ క్యూట్, అనగనగా ఒక నాన్న అనే షార్ట్ ఫిల్మ్ కు దర్శకత్వం కూడా వహించి తన టాలెంట్ ను బయటపెట్టింది. దీప్తి బర్త్ డే సందర్భంగా నాని అక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సెలబ్రేషన్స్ ను నీతో కలిసి చేసుకోవడానికి వెయిట్ చేయలేకపోతున్నా అని దీప్తితో కలిసి ఉన్న చిన్ననాటి ఫోటోను షేర్ చేశాడు. తన సొంత బ్యానర్ ద్వారా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ ఎంతో పేరు తెచ్చుకున్న నాని ఆ బ్యానర్ లో తన అక్క దీప్తి ను కూడా భాగం చేసి తన సక్సెస్ లో కీలకంగా మార్చుకున్నాడు. తన కెరీర్ లోని మెయిన్ పిల్లర్స్ లో తన అక్క దీప్తి కూడా ఒకరని నాని ఎప్పుడూ చెప్తూ ఉంటాడు. ఈ పోస్ట్ కు నాని ఫ్యాన్స్ దీప్తికి విషెస్ తెలుపుతూ, నాని హీరోగా, నిర్మాతగానే కాదు, ఫ్యామిలీ మెంబర్ గా కూడా మంచి విలువలు పాటిస్తున్నాడని కామెంట్ చేస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620